WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
గురువారం, 27 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 57
పేజీలు: 08 | వెల: రూ.2:00

# అయిదు కారిడార్లకు అనుమతివ్వండి

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(సాక్ష్యం): హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతిం చాలని అభ్యర్థించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి మిగతా 2 లో..

ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రధానితో భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు ఇద్దరి మధ్య సమావేశం జరిగింది. రేవంత్ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయాల గురించి వివరించారు. ఆర్ఆర్ఆర్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైల్ వేస్ టు కు రూ.24269 కోట్లు ఇవ్వాలని రేవంత్ విజ్ఞప్తి చేసారు. అదే విధంగా 55 కిలోమీటర్ల మేర పొడవు ఉన్న మూసీ నదికి పునర్జీవం కల్పించడం మూసీ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఇందు కోసం మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని ప్రధానికి వివరించారు. ఈ ప్రాజెక్టు అవసరం గురించి ప్రత్యేకంగా రేవంత్ వివరించారు. ఇక, తెలంగాణకు 29 మంది ఐపీఎస్‌ల కొరత ఉందని ప్రధానికి తెలిపారు. సెమీ కండక్టర్ మిషన్, అడ్వాన్స్ సెమీ కండక్టర్ అండ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చర్ హబ్బుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభు త్వం లక్ష్యంగా ఎంచుకుందని మోదీకి వెల్లడించారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్ట్‌ల స్థితిని ప్రధానికి వివరించారు. అన్నింటిని విన్న ప్రధాని కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎస్ఎల్ బీసీ ఘటన పైన రేవంత్ ఈ సమావేశంలో వివరించారు. ఇప్పటి వరకు నిర్వహించిన ఆపరేషన్.. ఈ ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మంది గురించి ప్రధాని ఆరా తీసినట్లు సమాచారం. టన్నెల్ సహాయక చర్యలు.. ఎదురవుతున్న ఆటంకాల గురించి సీఎం రేవంత్ సాంకేతిక అంశాలను వివరించారు.

# మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి మోకాలడ్డు



- తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు
- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- కేటీఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు
- పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు
- ఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2 లో



# యూనివర్సల్ పెన్షన్ స్కీమ్

### పౌరులందరికీ పింఛన్
### కొత్త పథకానికి కేంద్రం కసరత్తు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(సాక్ష్యం): ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగం చేస్తున్న వాళ్లకు వచ్చినట్టుగానే 60 ఏళ్లు దాటిన ప్రతి పౌరుడికి పింఛన్ వచ్చేలా కొత్త స్కీమ్ తీసుకొచ్చేందుకు మిగతా 2 లో..



# రూ.44 కోట్లిస్తే గోల్డ్ కార్డ్

### డొనాల్డ్ ట్రంప్ సరికొత్త ఆఫర్
### సిటిజన్ షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(సాక్ష్యం): అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనలో ఉన్న సంపన్నులకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరికొత్త ఆఫర్ ను తీసుకురాబోతున్నారు. సిటిజన్ షిప్ (పౌరసత్వం)ను అంగట్లో అమ్మకానికి పెట్టబోతున్నారు. 5 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.44 కోట్లు) చెల్లిస్తే 'గోల్డ్ మిగతా 2 లో..

# మోదీ నేతృత్వంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు

## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

- లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ
- డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్
- బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రుల హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.




హైదరాబాద్,ఫిబ్రవరి26(సాక్ష్యం): బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని మిగతా 3 లో..

# నిరంతరాయంగా ప్రయత్నాలు

## ఐదు రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ పనులు

- బయటకు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్న 11 సంస్థలు
- సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి
- నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్



మహబూబ్‌నగర్,ఫిబ్రవరి26(సాక్ష్యం): టన్నెల్‌లో చిక్కుకున్న 8మందిని కాపాడేందుకు ఎన్నో ప్రయత్నాలు సాగుతున్నాయి. షిఫ్టుకి వందమందికి పైగా పనిచేస్తున్నారు. నాలుగు రోజులుగా నిరంతరాయంగా పనులు కొనసాగుతున్నాయి. అందర్నీ సజీవంగా తీసుకొచ్చేందుకు 11 సంస్థలు శ్రమిస్తున్నాయి. గంటలు గడుస్తున్న కొద్దీ టెన్షన్ పెరిగిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా లోపలికి చేరుకునేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రెస్క్యూ సిబ్బందికి టీబీఎం చాలెంజింగ్‌గా మారింది. ప్రమాదం జరిగిన దగ్గర టీబీఎం మిగతా 3 లో..

# శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

## ప్రధాన ఆలయాలకు పోటెత్తిన జనం

- ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రెడ్డి
- వేములవాడలో శివరాత్రి సందడి
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి
- రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి26(సాక్ష్యం): మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామస్మరణలతో మార్మోగుతున్నాయి. శివుడిని దర్శించుకునేందుకు తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాళేశ్వరం, వేములవాడ, కీసర తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ రాజన్న క్షేత్రం భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోతోంది. భక్తులు స్వామివారికి మిగతా 3 లో..



# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి26(సాక్ష్యం): తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మిగతా 3 లో..

# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

- సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం
- అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం
- కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతుందని నివేదిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(సాక్ష్యం): వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని మిగతా 2 లో..

# ఉద్దేశపూర్వకంగానే ఏపి అధికారుల డుమ్మా

### తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా
### జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం

హైదరాబాద్,ఫిబ్రవరి26(సాక్ష్యం): కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. భేటీలో మిగతా 2 లో..

# దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన
- ఢిల్లీకి సీఎం ఎన్నిసార్లు వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి26(సాక్ష్యం): నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు మిగతా 3 లో..



# సంపాదకీయం

## మోడీ ద్వయం ఏమి చేయబోతున్నది..?

ప్రధాని మోడీ, అమిత్‌షాలు నిశ్శబ్దంగా ఉన్నారంటే ఎవరికో మూడినట్లే. వారు ఏదైనా అలజడి సృష్టించే ముందు ప్రశాంతంగా ఉంటారు. ఎవ్వరికీ అంతుచక్కకుండా ఉంటారు. వారి వ్యూహాలను పసిగట్టడం వారితో ఉన్నా వారికి కూడా తెలియదు. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో రాజకీయాలు నెరిపిన మోడీ కొంతవరకు విజయం సాధించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు పార్లమెంటులో ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయితే ఇదొక్కటే చేయడం వల్ల ప్రజలు హర్షించరు..గుర్తించరని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాద్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది. విదేశీ పర్యటనలో ఉన్న థరూర్ తో వెంటనే మాట్లాడాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 18న రాహుల్‌ను కలిసిన థరూర్ తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటో ముందు స్పష్టం చేయమని రాహుల్ గాంధీని నిలదీశారు. పార్లమెంట్ చర్చలలో పార్టీ ప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పార్టీలో సైతం తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఏ కమిటీలో తనకు అవకాశం ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయాలపై ఎటువంటి సమాధానం ఇవ్వలేక రాహుల్ గాంధీ మౌనం వహించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు, తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే మార్గాలు ఉన్నాయని ఆ తర్వాత స్పష్టంగా హెచ్చరించారు. అంటే థరూర్ ధిక్కార ధోరణి మొదలయ్యిందనే చెప్పాలి. ఇక్కడ ఒక్క థరూర్ మాత్రమే మనకు పైకి కనిపిస్తున్నారు. కానీ కాగ్రెస్ పుట్టి ముంచడానికి అనేకులు సిద్ధంగా ఉండివుంటారు. కాంగ్రెస్‌కు బీటల వేయడంలో థరూర్ అడుగు వేస్తే మరికొందరు ముందుకు రావచ్చు. మహారాష్ట్ర తరహాలో కాంగ్రెస్ చీలిక అనివార్యం కావచ్చు. మోడీ ద్వయం ప్రశాంతతకు ఇది కారణం కూడా కావచ్చు. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటి సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో తమ పీఠాన్ని బలోపేతం చేసుకునే పనిలో మోడీ ద్వయం ఏమైనా చేసే అవకాశం ఉంది.

# అయిదు కారిడార్లకు అనుమతివ్వండి

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.



# మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి మోకాలడ్డు



- తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు
- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- కేటీఆర్ వీటిపై ఎందుకు స్పందించడం లేదు
- పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు
- ఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(సాక్ష్యం): హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్లు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఅరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్ల రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్‌నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

# ఉద్దేశపూర్వకంగానే ఎపి అధికారుల డుమ్మా

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ పాల్గొన్నారు. ఈ సమావేశానికి కూడా ఏపీ నుంచి అధికారులు హాజరుకాకపోవడంతో గురువారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఏపీ అధికారులు హాజరుకాకపోవడంపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. బోర్డు సమావేశం ఏర్పాట్లు చేస్తే.. ఉద్దేశపూర్వకంగానే ఏపీ అధికారులు రాలేదని పేర్కొన్నారు. తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపాలని కోరారు. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఇప్పటికే ఏపీ సర్కారు ప్రతిపాదించింది. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ కోరింది.



## ఉమ్మడి జిల్లాలో శివనామస్మరణం

నల్లగొండ,ఫిబ్రవరి26(సాక్ష్యం): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షుత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లగొండ జిల్లాలోని శైవక్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెర్వుగట్టు, పానగల్, వాడపల్లి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది.సూర్యాపేట జిల్లాలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పిల్లలమర్రి, నాగులపాటి అన్నారంలోని ప్రాచీన శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేళ్లచెరువు శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పిల్లలమర్రి, నాగులపాటి అన్నారం, మెళ్లచెర్వు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారు జాము నుంచే భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నల్గొండలోని పురాతన ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి అగస్త్యేశ్వర స్వామి దేవాలయాలల్లో భక్తులు పూజలు నిర్వహించారు. గద్వాల జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి.

# యూనివర్శల్ పెన్షన్ స్కీమ్

మొదటిపేజీ తరువాయి..

కేంద్రం కసరత్తు చేస్తోంది. యూనివర్శల్ పెన్షన్ స్కీమ్ పేరుతో దీన్ని తీసుకురానున్నట్టు జాతీయ పత్రికలు రాస్తున్నాయి. ప్రభుత్వ, కొన్ని ప్రైవేటు రంగాల్లో పని చేసే వాళ్లకు ప్రతి నెల కొంత నగదు వారి శాలరీ నుంచి కట్ అవుతుంది. రిటైర్మెంట్ అంటే 60 ఏళ్ల తర్వాత దాన్ని ఆ వ్యక్తికి ఇస్తారు. ఇలాంటి సౌకర్యం చాలా రంగాల్లో పని చేస్తున్న వాళ్లకు లేదు. వారు రిటైర్మెంట్ అయిన తర్వాత మళ్లీ ప్రభుత్వాలపైనో లేకుంటే వారి కుటుంబ సభ్యులపైనో ఆధార పడాల్సి వస్తోంది. ఏదైనా సంస్థలో పని చేస్తున్నప్పుడు జీతం నుంచి 12 శాతం కట్ చేసి ఉద్యోగ భవిష్యనిధిలో అంటే ఈపీఎఫ్‌వోలో జమ చేస్తారు. అంతే మొత్తాన్ని ఆ కంపెనీ కూడా ఆ ఖాతాలో జమ చేస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం జమ చేస్తుంది. ప్రైవేటు ఉద్యోగులకు ప్రభుత్వం ఎలాంటి డబ్బులు జమ చేయదు. ఇది రిటైర్మెంట్ తర్వాత ఆ ఉద్యోగికి పింఛన్ రూపంలో ఇతర మార్గాల్లో ఇస్తారు. ఇలాంటి వెసులుబాటును ఇతర రంగాల్లో పని చేసే వాళ్లకు అందడం లేదు. ముఖ్యంగా ఇంట్లో పని చేసే మహిళలకు, నిర్మాణ రంగంలో పని చేసే కార్మికులకు, గిగ్ వర్కర్లకు, చేతివృత్తి వాళ్లకు ఇలాంటి రంగాల్లో పని చేస్తున్న వాళ్లకు పింఛన్ సౌకర్యం ఉండటం లేదు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌దాన్ యోజన, ప్రధానమంత్రి కిసాన్ మాన్‌దాన్ యోజన పేరుతో కొన్ని వర్గాలకు ఇలాంటి సౌకర్యం కల్పిస్తోంది. ఎన్ని చేసినప్పటికి కూడా ఇంకా కొన్ని వర్గాలకు న్యాయం జరగడం లేదు. అందకే మూకుమ్మడిగా అందరి పౌరులకు వర్తించేలా ఓ యూనివర్శల్ పెన్షన్ స్కీమ్ తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన విధి విధానాలను రూపొందిస్తోంది. ఇప్పటికే వివిధ వర్గాలకు అందిస్తున్న పింఛన్ పథకాలను ఇందులో విలీనం చేస్తారు. కేంద్రం ఇప్పటికి కూడా కొన్ని వర్గాలకు పింఛన్ స్కీమ్‌లను అందిస్తోంది. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్లు దాటిన పౌరులకు వెయ్యి నుంచి పదిహేను వందల రూపాయలు పింఛన్ ఇవ్వనున్నారు. ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్‌ధన్ యోజన్ వీధి వ్యాపారులు, ఇళ్లలో పని చేసే లాంటి వాళ్ల కోసం పని చేస్తోంది. రైతులను ఉద్దేశించి అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ మాన్‌దాన్ యోజన ద్వారా రైతు అరవై ఏళ్లు దాటితే నెలకు మూడు వేలు ఇవ్వనున్నారు. వీటన్నింటినీ కొత్తగా తీసుకొచ్చే యూనివర్శల్ పెన్షన్ స్కీమ్‌లో మెర్జ్ చేయనున్నారు.

# రూ.44 కోట్లిస్తే గోల్డ్ కార్డ్

మొదటిపేజీ తరువాయి..

కార్డ్' ద్వారా అమెరికాలో నివసించేందుకు అనుమతించనున్నట్లు తెలిపారు. గ్రీన్ కార్డ్ ద్వారా పొందే అన్ని సౌకర్యాలను ఈ గోల్డ్ కార్డ్ తో పొందవచ్చని, దీంతో సిటిజన్ షిప్ కు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. మొత్తంగా పది లక్షల గోల్డ్ కార్డ్ లను విక్రయించాలని ట్రంప్ లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉన్నప్పటికీ త్వరలోనే ఈ గోల్డ్ కార్డ్ ను ట్రంప్ అంగట్లోకి తీసుకురావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలా డబ్బులతో అమెరికా సిటిజన్ షిప్ కొనుక్కునే విధానం ఇప్పటికే అమలులో ఉందని ఇమిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు. ఈబీ-5 పోగ్రాం కింద విదేశీయులు గ్రీన్ కార్డ్ పొందే వెసులుబాటు ఉందన్నారు. ఇందుకోసం అమెరికాలో 8 లక్షల డాలర్ల నుంచి 20 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టి ఏదైనా వ్యాపారం ప్రారంభించాల్సి ఉంటుంది. ఈ వ్యాపారం ద్వారా కనీసం పదిమంది అమెరికన్లకు శాశ్వత ఉద్యోగం లభించాలి. పెట్టుబడులను కనీసం రెండేళ్ల పాటు కదిలించకూడదనే షరతులు ఈబీ-5 పోగ్రాంలో ఉన్నాయి. ఈ నిబంధనలను పాటించిన వారికి ఈబీ-5 పోగ్రాం కింద అమెరికా ప్రభుత్వం గ్రీన్ కార్డ్ అందజేస్తుంది.

# దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.



# శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

మొదటిపేజీ తరువాయి..

కోడె మొక్కులు చెల్లించి.. దర్శనానికి క్యూ లైన్లో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతోంది. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి అద్దాల మండపంలో అనువంశిక అర్చకులచే మహాలింగార్చన కార్యక్రమం ఉంటుంది. రాత్రి లింగోద్భవ సమయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరగనుంది. కాళేశ్వరం క్షేత్రంలో మహాశివరాత్రి శోభ కనిపిస్తోంది. తెలంగాణతో పాటు పొరుగున ఉన్న మహరాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుండి భక్తులు కాళేశ్వరంకు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి.. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి.. అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4.35కు వైభవంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం జరగనుంది. రాత్రి 12కు లింగోద్భవ పూజ జరగనుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మహా శివరాత్రి పర్వదినం కావడంతో శ్రీశైలంకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహనసేవ, ఆలయ ఉత్సవం ఉంటుంది. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామివారికి పాగలంకరణ.. రాత్రి 12 గంటలకు పార్వతి పరమేశ్వరుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనుంది. మహానంది క్షేత్రంలో నేడు రాత్రి 10



గంటలకు లింగోద్భవ సమయంలో మహా రుద్రాభిషేకం, స్వామివారి కళ్యాణోత్సవం జరగనుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు.



మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తు న్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మోదీ నేతృత్వంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు



మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత




అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ –25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం.

యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి,్గ ÷నాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది.

హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ– హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుదైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్ లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోంది. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి టాలెంటెడ్ యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడు లను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేం దుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర' వంటి వేదికలు.. ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భాగస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతున్నాయని చెప్పారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నొవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి. మనమంతా కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింతగా తీర్చిదిద్దుదామని కిషన్‌రెడ్డి తెలిపారు.

# నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని



అన్నారు.విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని



అన్నారు.వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపీఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్ట్రాం÷–రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్ట్రాం÷–రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# నిరంతరాయంగా ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి..

ముక్కలై దాని విడిభాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో అక్కడ రెస్క్యూ చేయాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఓవైపు బురద, ఇంకోవైపు సీపేజ్ వాటర్, మరోవైపు టీబీఎం ముక్కలతో అత్యంత ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్యాస్ కట్టర్లను ఉపయోగించి తీసేసే ప్రక్రియను జరపాలన్నా.. ఉబికి వస్తున్న నీరు ప్రతిబంధకంగా మారింది. ఇక రెస్క్యూ ఆపరేషన్లో ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ



పాలుపంచుకుంటున్నాయి. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ర్యాట్ హెూల్ మైనర్స్, సింగరేణి, హైడ్రా టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ మరికొన్ని కంపెనీలు తమ సేవలను అందిస్తున్నాయి. మొత్తం 11 ఏజెన్సీలు నిరంతరం కోఆర్డినేషన్ చేసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. 'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించాం. ప్రకృతి విపత్తును రాజకీయం చేసి లబ్ధిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

### మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ

హైదరాబాద్,ఫిబ్రవరి26(సాక్ష్యం): తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

## వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు

వరంగల్,ఫిబ్రవరి26(సాక్ష్యం): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కొన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సౌకర్యాలు చేశారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, కాజీపేట మడికొండలోని మెట్టుగుట్ట, వరంగల్లోని భద్రకాళి ఆలయం, కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయం భక్తులతో రద్దీగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలోని రామలింగేశ్వర క్షేత్రం, మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రుడి సన్నిధి, భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని త్రివేణి సంగమ తీరం, కాళేశ్వర ముక్తీశ్వర సన్నిధానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ పేరు పాస్‌పోర్ట్‌లో చీత శరణ్య (CHEETAH SHARANYA) గా తెలియజేయ బడినదని అయితే ఆమె పాన్ కార్డ్‌లో, పేరు చేత శరణ్య (CHETAH SHARANYA) గా తెలియ జేయబడినదని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. అయితే ఈ రెండు పేర్లు ఒకే వ్యక్తికి చెందినవని ఏ వ్యక్తికైనా ఏవైనా ఆక్షేపణలు ఉంటే లేదా నా క్లయింట్ వ్యతిరేకంగా ఏదేని క్లెయిము కలిగి ఉంటే వాటిని దిగువ సంతకందారుకు తెలియజేయవచ్చని సంబంధిత అందరికి ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, అడ్వకేట్**
ఇంటి నం. 11–13–883, ప్లాట్ నం. 5,
రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ,
కొత్తపేట, రంగారెడ్డి జిల్లా–500035
ఫోన్ నం. 6301426732

# దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.



సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ టూర్‌కు వెళ్లిన తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తెచ్చింది లేదని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 8 మంది కార్మికులు చిక్కుకుంటే.. ఎన్నికల ప్రచారంలో మునిగి తేలావని మండిపడ్డారు. మూడు నెలలుగా జీతాల్లేక అల్లాడుతున్నామని కార్మికులు వాపోతుంటే ఎన్నికల ప్రచారం ముగించుకుని నిమ్మలంగా మళ్లీ హస్తిన బాటపట్టావని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు ఒక్కడుగు ముందుకు.. వందడుగులు వెనక్కి అన్నట్లుగా ఉందని కేటీఆర్ విమర్శించారు. అక్కడ ఆక్సిజన్ లేదు.. కన్వేయర్ బెల్టు తెగిపోయిందని తెలిపారు. 96 గంటలు దాటినా ఒక్కడుగూ ముందుకు పడటం లేదని తెలిపారు. కాళేశ్వరం పర్రెల మీద శ్రీశైలం అగ్నిప్రమాదం మీద కారు కూతలు కూసి, విషపు రాతలు రాసిన మేధావుల నోళ్లు ఎస్ఎల్‌బీసీ విషయంలో మాత్రం నోరెత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్తిన యాత్రలు మాని.. ఆ కార్మికుల గోడు వినాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఆ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. అక్కడ చిక్కుకున్నవి సాధారణ ప్రాణాలు కాదు .. ఈ జాతి సంపద అని స్పష్టం చేశారు.

**UCO BANK**
(Honours your trust)
అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, #6-3-1108, గ్రౌండ్ ఫ్లోర్, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
ఫోన్: 040-29554098, ఇ-మెయిల్: asmahy@ucobank.cio.in

**SARFAESI యాక్ట్, 2002 క్రింద ఆస్తి అమ్మకం**

**ప్రాపర్టీ 1 :** శ్రీ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఫర్ ఎ.పి. లెజిస్లేటర్స్ లిమిటెడ్, రోడ్ నెం.12 ఎక్స్‌టెన్., బంజారా హిల్స్, హైదరాబాద్ యొక్క ఆమోదించబడిన లేఅవుట్‌లో ఉన్న 600 చదరపు గజాల స్థలంలో H.No. 8-2-293/82/L/168 కలిగిన భూమి మరియు భవనం యొక్క మొత్తం భాగం - **యజమాని పేరు:** శ్రీ G.P. రెడ్డి S/o G.T. రెడ్డి. (సేల్ డీడ్ నం. 561/1983 తేదీ 10-03-1983) సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నం. 167-A, దక్షిణం: ప్లాట్ నం. 169-A, తూర్పు: ప్లాట్ నం. 163-A, పడమర: 40' 0" వెడల్పు రహదారి.

**ప్రాపర్టీ 2:** శ్రీ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఫర్ ఎ.పి. లెజిస్లేటర్స్ లిమిటెడ్ రోడ్ నెం.12 ఎక్స్‌టెన్., బంజారా హిల్స్, హైదరాబాద్ యొక్క ఆమోదించబడిన లేఅవుట్‌లో ఉన్న 600 చదరపు గజాల విస్తీర్ణంలో MCH నం. 8- 2-293/82/L/167-A కలిగిన భూమి మరియు భవనం యొక్క మొత్తం భాగం - **యజమాని పేరు:** శ్రీ జి.పి.కె.రెడ్డి S/o జి.పి. రెడ్డి, (సేల్ డీడ్ నం. 3199/1992), సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నం. 165-A, దక్షిణం: ప్లాట్ నం. 168-A, తూర్పు: ప్లాట్ నం. 163-A, పడమర: 40' 0" వెడల్పు రోడ్డు.

సేల్ నోటీసును చూడటానికి స్కాన్ చేయండి

**ఆస్తుల తనిఖీ : 03-03-2025**
**ఇ-వేలం తేదీ: 31-03-2025**
**రిజర్వ్ ధర: రూ. 19,50,11,000/- EMD అమౌంట్: రూ: 1,95,01,100/-**

మరిన్ని వివరాలకు దయచేసి https://baanknet.com ని సందర్శించండి
సంప్రదించాల్సిన నంబర్: రాజేష్ విసాలే, AGM, 8337063850, 040-29554098

తేదీ: 27-02-2025,
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
యూకో బ్యాంక్

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సై ..



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 26,( సాక్ష్యం న్యూస్ ), పరమేశ్వరుడిని ఎస్ఐ రాజ్ కుమార్ దర్శించుకున్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా పినపాక మండలంలోని సీతంపేట గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆయన దర్శించుకొని అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించార అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు నరేంద్ర ఆధ్వర్యంలో కమిటీ వారు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు

## పోలీస్ కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్,ఎస్సై



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 26,(సాక్ష్యం న్యూస్), పోలింగ్ కేంద్రాన్ని అశ్వాపురం తాసిల్దార్ స్వర్ణ ఎస్సై తిరుపతిరావు పరిశీలించారు. బుధవారం అశ్వాపురం మండల కేంద్రంలోని జడ్పీఎస్ ఎస్ పాఠశాల 79వ పోలింగ్ కేంద్రాన్ని వారు పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు జరిగే గ్రాడ్యుయేట్, టీచర్ కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

## వైద్యనాదేశ్వర స్వామినీ దర్శించుకున్న తహసిల్దార్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 26,( సాక్ష్యం న్యూస్ ), వైద్యనాథేశ్వర స్వామిని మణుగూరు తహసిల్దార్ రాఘవరెడ్డి దర్శించుకున్నారు బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన రామానుజవరం, కొండాయి గూడెం గ్రామాల మధ్య గోదావరి నది తీరంలో కొలువుతీరిన శ్రీ భ్రమరాంబ, వైద్యనాదేశ్వర స్వామి ని దర్శించుకొని,ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయని అన్నారు. భక్తులు గోదావరి నదిలో స్నానమాచరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శివనామ స్మరణతో మారు మ్రోగిన ఆలయాలు
## వీరభద్ర స్వామిని దర్శించుకున్న పాయం ..



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 26 ,(సాక్ష్యం న్యూస్ ), శివాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి .బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బూర్గంపహాడ్ మండలం మోతె గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివునికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు .అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో, బూర్గంపహాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి, రమేష్ , గూగులోత్ కిషోర్ నాయక్, భజన సతీష్, నాగిరెడ్డి, భజన ప్రసాద్, రహీం ఖాన్ ,కిషోర్, నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ,పాల్గొన్నారు.

## ములుగు జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలు

* క్రీడాకారులకు టీషర్ట్ బహుకరించిన దనసరి సూర్య



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26 (సాక్ష్యం న్యూస్) శ్రీ శ్రీ ఆడవారి అప్పయ్య జాతర యువజన సంఘం తాడ్వాయి మండలం, బోటి లింగాల గ్రామం వారి ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు టీషర్ట్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువత క్రీడలతోనే మానసిక ఆరోగ్యం అవగాహన పెంపొందించుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు .ఈ వాలీబాల్ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన వారు నిరాశ పడకుండా ఓటమి మొదటి గెలుపుగా తీసుకుని ముందుకు సాగాలి అని చెప్పారు .ఈ పోటీల్లో మొదటి బహుమతి పొందిన వారికి 12016 రూపాయలు ఇచ్చి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి ,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చు పటేల్ ,తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ,మాజీ సర్పంచ్ సునీల్ దొర ,యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్ రావు ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ లాల్ ,యూత్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి అన్వేష్ యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సూర్య సహకారంతో కబడ్డీ క్రీడాకారులకు ప్రథమ బహుమతి

* పదివేల రూపాయల ప్రైజ్ మని అందజేసిన ఏటూరునాగారం యువజన కాంగ్రెస్ నాయకులు.



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26 (సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పరిధిలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించగా నేడు గెలుపొందిన ప్రథమ విజేత క్రీడాకారులకు పదివేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య సహకారంతో ప్రైజ్ మనీని గెలుపొందిన క్రీడాకారులకు ఏటూరునాగారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి లక్కీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దిరాజు కుమార్ అందించారు.తదితరులు పాల్గొన్నారు

## ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





* రెండవ ఉత్తర కాశిగా పిలవబడుతున్న ఆలయం
* ఆంధ్ర-తెలంగాణ సరిహద్దుల్లో మొదటి శివాలయం
* భక్తులతో కిటకిటలడిన దేవాలయ ప్రాంగణం
* వివరాలు వెల్లడించిన ఆలయ కమిటీ చైర్మన్ ఏటుకూరి రమేష్

కోదాడ ఫిబ్రవరి 26 (సాక్ష్యం) సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో కొలువైన శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేదమంత్రాల సాక్షిగా అంగరంగ వైభవంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా తెల్లవారుజామునుండే భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలులడింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ ఏటుకూరి రమేష్ మాట్లాడుతూ.. ఉత్తర కాశీలో తూర్పున నది ప్రవహిస్తున్నట్లు. ఉమామహేశ్వర శివాలయానికి ఉత్తరాన పాలేరు వాగు ప్రవహిస్తూ ఉండడంతో ఈ ఆలయానికి రెండవ ఉత్తర కాశిగా పిలువబడుతుందని తెలిపారు. ఆంధ్ర-తెలంగాణ సరిహద్దుల్లో మొదటి దేవాలయంగా పేరుందని తెలిపారు. శివపార్వతుల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో.. దేవాలయ ఈవో చలపతి, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం..

* 48 గంటలు సైలెన్స్ పీరియడ్ అమలు ..నరేష్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 26 ,సాక్ష్యం న్యూస్), నేడు నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధమైనట్లు పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని తెలియజేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సైలెన్స్ పీరియడ్లో సభలు సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే జిల్లా వ్యాప్తంగా ఓట్లను పరిశీలిస్తే పరిశీలిస్తే కొత్తగూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 247,చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వారావుపేట 47, దమ్మపేట 76, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 218, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారనీ ఆయన తెలిపారు.

## రఘు మృతి తీవ్రంగా కలిసి వేసింది

* సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్..
* రఘుకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం..



కోదాడ ఫిబ్రవరి 26 ( సాక్ష్యం): కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రఘు మృతి తీవ్రంగా కలిసి వేసిందని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రఘు పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.... ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా చేపట్టినటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను రఘు సారథ్యంలో చేపట్టి విజయవంతం చేశారని గుర్తు చేశారు. ఆదేశాలు ఇచ్చిన ప్రతి పనిని 100 శాతం విజయవంతం చేసేవాడని , మంచి జర్నలిస్టు మిత్రుని కోల్పోయామని ఆవేదన చెందారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని , ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో రఘు ఆశయాలను నెరవేర్చినందుకు తప్పనిసరిగా ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ నియోజకవర్గ ప్రింట్@ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు సభ్యులు ఉన్నారు.

## నిబద్ధత గల జర్నలిస్టుని కోల్పోయాం



* కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు మృతి బాధాకరం..

* మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు..

కోదాడ ఫిబ్రవరి 26 (సాక్ష్యం) సామాజిక స్పృహ, జర్నలిజం లో నిబద్ధతతో సమాజానికి విశేష సేవలు అందించిన కోదాడ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అకాల మృతి తనను కలసివేసిందని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. బుధవారం అనారోగ్య కారణంగా మృతి చెందిన ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల జర్నలిస్టుల ఆధ్వర్యంలో కోదాడ చరిత్రలో మొదటిసారిగా సామాజిక సేవలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి, విద్యా కుసుమాలకు మార్గదర్శంగా నిలిచిన రఘు చిరస్థాయిగా నిలిచిపోతారని గుర్తు చేశారు. వారి ఆశయ సాధనకు జర్నలిస్టులందరూ కృషి చేయాలని దానిలో భాగంగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. జర్నలిస్ట్ రఘు మృతదేహానికి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మాజీ కౌన్సిల్ కలకొండ శ్రీను, గంధం పాండు, వంటిపులి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## రామప్పలో మహాశివరాత్రికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26 (సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట, రామప్ప దేవాలయంలో ఈరోజు నిర్వహించే మహాశివరాత్రి జాతర లో పాల్గొనడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ట్రాఫిక్ క్యూ లైన్స్ వద్ద ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ఉండేందుకు ములుగు డీఎస్పీ ఆధ్వర్యంలో 300 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భారీ భద్రత బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది. భక్తులు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు మఫ్టీలో సిసిఎస్ సిబ్బంది విధులు ఏర్పాటు చేసినాము. బందో బస్త్ వచ్చినటువంటి సిబ్బంది కి వారు నిర్వహించే విధులను గురించి, అలాగే ఆలయానికి వచ్చే భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని పోలీస్ సిబ్బందికి సూచించడం జరిగింది. బుదవారం ఉదయం నుండి పటిష్టమైన పోలీస్ బందోబస్త్ రామప్పలో కొనసాగుతుంది అని, ఇప్పటివరకు భక్తుల దర్శనంలో ట్రాఫిక్ నియంత్రణ ప్రశాంతంగా కొనసాగుతుంది, భక్తులు ఏదైనా సమస్య ఏర్పడితే తమ దగ్గరలో ఉన్న పోలీస్ సిబ్బంది సహాయం తీసుకోవాలని వారికీ సూచించడం జరుగుతుంది.

## వైభవంగా చౌటుప్పల్‌లో మహా శివరాత్రి వేడుకలు



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పలు ఆలయాలలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు.హరహర మహాదేవ..' 'శంభోశంకర..' అంటూ సాగిన శివనామస్మరణతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం, బాలాజీ రామకృష్ణ దేవాలయం, నూతన శివాలయం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, బిల్వార్చనలు, విశేష పూజలు, వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోచరణ నడుమ వైభవంగా జరిగాయి.

## పార్టీ కార్యకర్తలే మా బలం, బలగం

*మృతడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26(సాక్ష్యం న్యూస్) మంత్రి సీతక్క. ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని రోహీర్ గ్రామానికి చెందిన కావిరి మధు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారూ ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ దైవ కార్యము ఉన్న పండుగలు పబ్బాలు ఉన్న. కార్యకర్తలే మా బలగం బలం అంటూ. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సోదారి రామయ్య,మాజీ వార్డ్ మెంబెర్స్ కె రంజిత్, కొండగొర్ల నర్సింహులు, గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య,కందుకూరి రతన్,జోడే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ బెడిక రమేష్,బెడిక మల్లయ్య,కోటారి బాణయ్య,జాడి రామయ్య, సోదారి రామయ్య, సల్లూరి కృష్ణ,గజ్జల రమేష్, కావేరి సమ్మయ్య , పాగిడి అంకయ్య , కావిరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

* శివరాత్రి పర్వదినం దేవతలను దర్శించుకున్న పాండురంగారావు



కోదాడ ఫిబ్రవరి 26 (సాక్ష్యం) ప్రజలందరూ కలిసిమెలిసి సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగరావు అన్నారు.. బుధవారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో కొలువైన వీరబ్రహ్మేంద్ర స్వామిని, నాగమల్లేశ్వర స్వామిని శివరాత్రి పర్వదినం సందర్భంగా దర్శించుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబూరి లక్ష్మయ్య, మీగడ లింగయ్య, లెక్కల శ్రీనివాసరావు, నంబూరి బాలకృష్ణ, గొండెబోయిన వీరబాబు, పగిళ్ల రోశయ్య, నల్లూరి రవి, కోపూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా శివరాత్రి వేడుకలు



చిట్యాల ఫిబ్రవరి 26 (సాక్ష్యం); చిట్యాల పట్టణంలోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అభిషేక కార్యక్రమాలలో పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శివాలయంనీ సందర్శించి శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సుభిష్టంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకు ముందు అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు, నాయకులు పాటి మాధవరెడ్డి,ఏర్పుల పరమేష్,చెరుకుపల్లి శ్రీశైలం,మల్లెబోయిన మల్లేష్,జయారపు శివ,కోసనం అశోక్, మెట్టు మనోహర్,దేశపాక రాజేష్,మిర్యాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకల లో పాల్గొన్న అంతటి పారిజాత నరసింహ గౌడ్

చిట్యాల ఫిబ్రవరి 26(సాక్ష్యం); చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శివరాత్రి మహోత్సవ కార్యక్రమంలో కంతమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ ఈ కార్యక్రమంలో నాతి కిరణ్ అంతటి అంజయ్య అంశాల శ్రవణ్ కుమార్ నాతి రాజు గోలి నరేష్ బొంతల సాయి రెడ్డి కొంపెల్లి అబ్బి పబ్బు శంకర్ జినకల వివేక్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తా చాటుకున్న ముస్లిం యాక్షన్ కమిటీ...



నారాయణఖేడ్ ఫిబ్రవరి 26(సాక్ష్యంన్యూస్ ): నారాయణఖేడ్లో మైనారిటీ బాలికల పాఠశాలలో ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి పిల్లలకు ఇబ్బంది కలగకూడదని ఇంవేటర్ బ్యాటరీ మరియు ఒక టీవీ ని ఇవ్వడం జరిగింది ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షుడు మొయినుద్దీన్ మాట్లాడుతూ చదవడానికి పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా మా కమిటీ తరఫున ఇస్తామని తెలిపారు ఇలాంటి అవసరాలు ఉంటే మా కమిటీ తెలియజేయండి అని ప్రిన్సిపాల్ మంజుల గారిని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ యూనుస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాహిర్, జాయింట్ సెక్రెటరీ హబీబ్ అబ్దుల్లా, షఫీ, సయ్యద్ మజీద్, అబ్దుల్ సుబ్బుర్, మొహమ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు...

# ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి..



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 26(సాక్ష్యం న్యూస్ ):** డివిజన్లో 8 ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాలు డిగ్రీ యువకుల ఓట్లు 35 77 అదేవిధంగా టీచర్ల ఓట్లు 375 ఉండగా గురువారం నాడు ఉదయం ఏడు గంటల నుండి నాలుగు గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఉన్న డిగ్రీ విద్యార్థులు టీచర్లు ఓటు వేసుకోగలరని ఎన్నికల అధికారుల నిబంధనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు ఈ అవకాశాన్ని ఓట్లు ఉన్న డిగ్రీ యువకులు టీచర్లు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రెవిన్ అధికారులు కోరుతున్నారు ఎన్నికలను సజీవుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు అంటున్నారు

# వ్యవసాయ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ ములుగు రోడ్డులోని ఆరేపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆవరణలోని వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం చదువుతున్న రేష్మిత (20) అనే విద్యార్థిని ఆత్మహత్యచేసుకున్న ఘటన కలకలం రేపింది. నల్గొండ జిల్లాకు చెందిన రేష్మిత బుధవారం కళాశాలలోని ఓ గదిలో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి అనుబంధంగా ఇక్కడ నడుస్తున్న వ్యవసాయ కళాశాలలో కొంతకాలంగా ర్యాంగింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీనియర్లు ర్యాంగింగ్ కు పాల్పడుతున్నారని గతంలోనే మృతురాలు తన తల్లిదండ్రులకు చెప్పగా వారు నచ్చజెప్పి తిరిగి కాలేజీకి పంపినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బలవన్మరణానికి పాల్పడిందా వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా అని పోలీసులు విచారణ చేపట్టారు. ఏనుమాముల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# జన్మదినం సందర్భంగా ఉమామహేశ్వర దేవాలయంలో పబ్బ స్వాతి మహేష్ గుప్తా పుణ్య దంపతులుప్రత్యేక పూజలు!!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.:** శివంపేట్ మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి ఉదయం రుద్రాభిషేకము అష్టోత్తర శతనామార్చన ఆంజనేయ స్వామి వారికి చందన మహా పూజ పార్వతి అమ్మవారికి కుంకుమార్చన మొదలవు కార్యక్రమాలు జరిగాయిఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ ,నటరాజ శర్మ ,రాధాకృష్ణ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ , ఆధ్వర్యంలో పూజలు నిర్వహించబడినాయి .ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కర్తలు పబ్బా స్వరూపరాణి రమేష్ గుప్తా దంపతులు మరియు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర స్వామి భక్తులు, పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి చేనుకు ట్యాంకర్‌తో నీళ్లు

**ఒక్కో ట్యాంకర్‌కు 800**

**పంటను కాపాడుకునేందుకు రైతుల పాట్లు**



రాయపర్తి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టకుంట తండాకు చెందిన రైతు ఇస్లావత్ యాకూబ్ పొట్ట దశకు వచ్చిన తన వరి పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నాడు. రెండు ఎకరాల పొలంలో వరి పంట సాగు చేయగా, బోర్లలో చుక్క నీరు రావడం లేదు.దీంతో కండ్ల ముందే పంట చేను ఎండిపోవడాన్ని చూసి తట్టుకోలేక ఒక్కో ట్యాంకర్‌కు రూ.800 చొప్పున చెల్లిస్తూ పంటను తడుపుతున్నాడు. కాంగ్రెస్ సర్కారు తీరుతో భూగర్భ జలాలు అడుగంటడంతో యాకూబ్ పడుతున్న అరిగోస రాష్ట్రంలోని అన్నదాతల దుస్థితిని కండ్లకు కడుతున్నది. ట్యాంకర్‌తో నీటిని అందిస్తూ ఇబ్బందులకు గురవుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.

# ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్





సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : మెదక్-కరీంనగర్-నిజామాబాద్- ఆది లాబాద్ పట్టబద్రుల మరియు ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జ రిగిన ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూ షన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్ లా వారీగా సెక్టార్,ప్రీసెండింగ్,అదనపు ప్రీసెండింగ్ అధికారులు మీకు అంజేసిన పోలింగ్ మెటీరియల్ ను క్షుణ్ణంగా చెక్ చేసుకో వాలని ఎలాంటి సమస్యలు వచ్చిన ఇక్కడే మాస్టర్ ట్రైనర్ లని అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు.

ఎలక్షణ్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ లు సదానందం,చంద్రకళ,మం డల తాసిల్దారులు,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు





**కోదాడ ఫిబ్రవరి 26 (సాక్ష్యం) :** కోదాడ మండల, తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా ఉదయం నుంచి జరిగిన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు పంచామృతాలు, పళ్ళ రసాలు సుగంధ ద్రవ్యాలు నదీ జలాలతో నవ కలశ అభిషేకాలు నిర్వహించారు. ఆతదుపరి పంచసూక్త హోమాలు రుద్ర హోమం నవగ్రహ హోమాలు జరిగాయి. దేవాలయ చైర్మన్ యాదాద శ్రీనివాసరావు - మీనా, యధా హనుమంతరావు - ప్రమీల దంపతులు స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని, అమ్మవారిని కళ్యాణ మూర్తులుగా ముస్తాబు చేశారు. వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు గుండపనేని వెంకట సత్యనారాయణ, చిల్లా వెంకటేశ్వర్లు, నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, వీరబాబు మధు సత్యనారాయణ, ఏడుకొండలు, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వర శర్మ,వేదపండితులు కొంకపాక పురుషోత్తమ శర్మ, మహంకాళి రాకేశ్ శర్మ, ప్రవరాఖ్యశర్మ వేద మంత్రాలతో, వ్యాఖ్యానంతో కన్నుల పండువగా జరిపారు.

# టీఎస్ మోడల్ స్కూల్లో దంత వైద్య శిబిరం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 సాక్ష్యం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా తెలంగాణ మోడల్ స్కూల్ మరిపెడలో మమత దంత వైద్యుల ఆధ్వర్యంలోఉచిత దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 509 మంది విద్యార్థులు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్యులు 25 మంది పాల్గోని ఉచితం దంత పరిక్షలు నిర్వహించారు. అవసరమైన 100 మంది విద్యార్థులకు ఉచిత వైద్యం అడించడం జరిగింది. అలాగే పిల్లలు అందరికి దంత సంరక్షణ గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం. జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిభిరాలు నిర్వహించడం ద్వారా గ్రామీణ పిల్లలకు చాలా ఉపయోగకరం అని దంత పంరక్షణ మన ఆరోగ్యానికి మూలం అని వ్యాఖ్యానించారు.ఇలాంటి శిబిరాలు పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ద్వారా నిర్వహించడం చాలా ఆనందకరం అని కళాశాల ప్రధానాచార్యులు ఆక్తర్ ఉజ్యన్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడులో కార్డేనేటర్ భానుచంద్రిక నాగార్జున ఉపాధ్యామలకు వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్నికి ఆహుతి అయిన ఒకపేదరాలి నివాసం



* బాధ్యత కుటుంబానికి సహాయం అందించిన జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గం

* రెడ్ క్రాస్ సభ్యుడు పొన్నాల ఉమేష్

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 26 దంతాలపల్లి ప్రతినిధి:** దంతాలపల్లి మండలం గునెపల్లి గ్రామములో కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక ఇల్లు అగ్నికి ఆహుతి అయి ఆ ఇంటి వారిని చీకట్లోకి నెట్టివేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే బుధవారం సుమారు ఉదయం 9.00గంటల సమయంలో భాషాపాక వెంకటమ్మ నివాసం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలి పోయింది ఈ దుర్ఘటనలో ఇంటిలోని నగదు,అన్ని వస్తువులు పూర్తిగా కాలి పోయినవి.ఈ విషయము రెడ్ క్రాస్ సభ్యుడు పొన్నాల ఉమెష్ జిల్లా కార్యవర్గనికి తెలియజేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరగా స్పందించిన రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గం బాధిత కుటుంబానికి ఒక తార్పాలిన్ ఒక ఉన్నిదుప్పటి,వంట పాత్రలు,2చీరలు,2పంచలు,20 రోజులకు సరిపడ నిత్యావసర సరుకులు అందచేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పి.వరప్రసాద్,కోశాధికారి ఎమ్. వెంకట రెడ్డి,పొన్నాల ఉమెష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రమాదకరస్థాయికి వాయు నాణ్యత

***హైదరాబాద్‌లో**

**431 ఏక్యూఐ నమోదు : తెలంగాణ పీసీబీ**

**హైదరాబాద్,:** హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యం పెరిగి ప్రమాద సంకేతాలకు దారితీస్తున్నది. విద్యుత్తు కోతల కారణంగా జనరేటర్ల వినియోగం పెరుగుతున్నదని.. ఫలితంగా వాయు నాణ్యత క్షీణిస్తున్నదని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీఎస్‌పీసీబీ) అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంతో పరిస్థితి ఆందోళనకరంగా మారగా, ఇప్పుడు హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా సనత్‌నగర్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకున్నది. సోమవారం మధ్యా హ్నం ఏకంగా 431 ఏక్యూఐ (ఎయిర్ క్వాలి టీ ఇండెక్స్) నమోదైనట్టు తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు తెలిపారు. మరోవైపు నగరంలో సగటున 108 ఏక్యూఐ నమోదైనట్టు అధికారులు తెలిపారు. జూపార్‌లో 135, పటాన్ చెరువులో 112 తప్ప గ్రేటర్ పరిధిలో గాలి నాణ్యతను సూచించే 14 స్టేషన్లలో ఎకడా 100 ఏక్యూఐ దాటలేదని అధికారులు వివరించారు.

**సనత్‌నగర్‌లోనే ఎందుకు ఎక్కువ అంటే?**

సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం కావడంతో అకడ సాధారణంగానే అసాధారణ వ్యాల్యూస్ నమోదవుతుంటాయని అధికారులు తెలిపారు. సనత్‌నగర్‌లో నిరుడు నవంబర్ 25న 298, డిసెంబర్‌లో 229, గత జనవరిలో 171 ఏక్యూఐ నమోదైంది. ఎప్పుడూ లేనంతగా సోమవారం రోజున ప్రమాదకర స్థాయిలో వ్యాల్యూస్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నది. సనత్‌నగర్‌లో ఎయిర్‌క్వాలిటీ లెకించే మీటర్ పకన రెండు కంపెనీల జనరేటర్లు ఉన్నాయని టీజీపీసీబీ సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ తెలిపారు. ఒకోసారి గాలి ఎకువ వీచినప్పుడు ఎయిర్ క్వాలిటీ లెవల్స్ పడిపోతుంటాయని చెప్పారు. జనరేటర్ల కారణంగానే సోమవారం మధ్యాహ్నం 431 ఏక్యూఐ నమోదై ఉండొచ్చని, దానికి భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండరు మరియు డైరీని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే...



నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయ రెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు బసవరాజ్, చింటూ నరేష్, నరసింహులు,మన్నాన్, నారాయణ, దస్తగిరి తదితరులు ఉన్నారు.

# ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర స్వామి ఆలయంలో అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు



**మెదక్ జిల్లా ప్రతినిధి 26 ఫిబ్రవరి సాక్ష్యం:** ముత్తాయి కోట సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు బుధవారం నాడు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్వే క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమూగాయని తెలిపారు ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర స్వామి ఆలయం పురాతన ఆలయంగా ప్రజలు స్వామి వారిని కొలుచుకుంటారని అన్నారు మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు శివాలయానికి పోటిస్తారని తెలిపారు అదనం కలెక్టర్ నగేష్ కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

# పబ్బ మహేష్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు

* తెలిపిన ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ఎండి రాకేష్.!!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.:** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తాకు 46వ జన్మదిన శుభాకాంక్షలు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై ఎండి రాకేష్ పబ్బామహేష్ గుప్తకు 46వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎండి రాకేష్ మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల పబ్బ మహేష్ గుప్తా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దాసరి రామ్మూర్తి,కృష్ణయ్యల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు

* డాక్టర్ రాంచంద్రునాయక్



**(సాక్ష్యం న్యూస్) ఫిబ్రవరి 26 దంతాలపల్లి ప్రతినిధి:** దంతాలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాసరి రాంమూర్తి, కృష్ణయ్యల మాతృమూర్తి దాసరి గౌరమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం అందించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్రునాయక్,డాక్టర్ ప్రమీల వారి తోపాటు ఏఎంసి తొర్రూర్ వైస్ చైర్మన్ మరియు దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షులు గూగులోత్ భట్టు నాయక్ మండల నాయకులు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,పొన్నెటి బాలాజీ,రవి,వీరన్న,కృష్ణయ్య, నెహ్రూ,డాక్టర్ వెంకటేశ్వర్లు,యూత్ నాయకులు. సంపత్,సందీప్, యువరాజ్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆ పాత్ర కోసం కత్తిసాము నేర్చుకున్నా

**సినిమాల్లో సమకాలిన పాత్రలు చేయడం ఒకెత్తయితే.. చారిత్రక పాత్రల్లో నటించడం మరో సవాలు! ఈ క్రమంలో అప్పటి రాజులు, రాణుల్లా వేషభాషలు మార్చుకోవాలి.. ఆహార్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. అంతకుమించి వాళ్లలా యుద్ధవిద్యలూ నేర్చుకోవాలి. 'ఛావా' సినిమా కోసం ఇవన్నీ చేశానంటోంది పాన్ ఇండియా నటి రష్మిక.**

సినిమాల్లో సమకాలీన పాత్రలు చేయడం ఒకెత్తయితే.. చారిత్రక పాత్రల్లో నటించడం మరో సవాలు! ఈ క్రమంలో అప్పటి రాజులు, రాణుల్లా వేషభాషలు మార్చుకోవాలి.. ఆహార్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.. అంతకుమించి వాళ్లలా యుద్ధవిద్యలూ నేర్చుకోవాలి. 'ఛావా' సినిమా కోసం ఇవన్నీ చేశానంటోంది పాన్ ఇండియా నటి రష్మిక. మరాఠా రాజు ఛత్రపతి సంభాజీ మహారాజ్ జీవితకథ నేపథ్యంలో రూపొందిందీ చిత్రం. ఇందులో ఆయన భార్యగా, మహారాణి యేసుబాయిగా నటించింది రష్మిక. మొఘల్ చక్రవర్తి ఔరం గజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ రాజ్యాన్ని కాపాడుకోవడానికి అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిందీ మరాఠా క్వీన్. ఇంతటి మహా యోధురాలి పాత్రలో నటించే అవకాశం రావడం తన అదృష్టమంటోందీ అందాల తార. ఈ క్రమంలో ఈ సినిమా అవకాశం తనకెలా వచ్చింది? చిత్రీకరణ సమయంలో తనకెదురైన పలు అనుభవాల్ని ఇటీవలే ఓ సందర్భంలో పంచుకుంది రష్మిక.

**ఎవరీ యేసుబాయి?**

మరాఠా సామ్రాజ్య స్థాపకుడైన ఛత్రపతి శివాజీ పెద్ద కొడుకే సంభాజీ మహారాజు. ఆయన జీవితకథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమే 'ఛావా'. ఇందులో సంభాజీగా బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించగా, ఆయన భార్య-మహారాణి యేసుబాయిగా రష్మిక కనిపించింది. సంభాజీ భార్యగా, మరాఠా మహారాణిగానే కాదు.. వ్యక్తిగతంగా పోరాటయోధురాలు యేసుబాయి. 1689లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి యుద్ధరంగంలోకి సైతం దిగుతుందామె. ఈ యుద్ధంలో సంభాజీని ఔరంగజేబు చంపేశాక.. ధీరగా కదన రంగంలోకి దూకుతుంది యేసుబాయి. అతడి చేతిలో ఓడిపోయి 27 ఏళ్ల పాటు జైల్లో బందీగా ఉన్నప్పటికీ.. తన ధైర్యసాహసాల్ని ఏమాత్రం చెక్కుచెదరనివ్వదు. ఆపై 1719, జులై 4న జైలు నుంచి విడుదలై సతారాకు చేరుకుంటుంది. అందుకే ఈ రోజును ధైర్యసాహసాలకు ప్రతీకగా ఇప్పటికీ జరుపుకొంటున్నారు మరాఠీ ప్రజలు. ఇక 1730లో 'వారణాసి ఒప్పందం' సమయంలో యేసుబాయి ప్రదర్శించిన చురుకైన దౌత్యం, మరాఠా సామ్రాజ్య ఐక్యతను కాపాడడానికి ఆమె చేసిన కృషి.. మరాఠా చరిత్రలో ఆమెను ఒక శక్తిమంతమైన మహిళగా నిలబెట్టాయని చెప్పచ్చు.

**కత్తిసాము నేర్చుకున్నా!**

రాణులంటే రాజమహల్‌కే పరిమితం కారు.. సమయం వచ్చినప్పుడు తమలోని యుద్ధవిద్యల్నీ ప్రదర్శించి ధీర వనితలుగా పేరు తెచ్చుకున్న వారు ఎంతోమంది ఉన్నారు. యేసుబాయి ఇదే కోవకు చెందుతారు. అందుకే తన పాత్రలో ఒదిగిపోవడానికి కత్తిసాము నేర్చుకున్నానంటోంది రష్మిక.'యేసుబాయి పాత్ర కోసం సిద్ధమయ్యే క్రమంలో ఆమె ఆహార్యమేంటి? ఎలా ఉండేవారు? ఏం చేస్తుండేవారు? వంటి విషయాలన్నీ దర్శకుడు లక్ష్మణ్ నాకు కొన్ని బొమ్మల ద్వారా వివరించారు. వీటికి తోడు చరిత్ర పుస్తకాలు తిరగేసి మరికొన్ని విషయాలు తెలుసుకున్నా. నిజానికి ఇదో సవాలుతో కూడుకున్న పాత్ర. ఎందుకంటే యేసుబాయి కేవలం మహారాణి మాత్రమే కాదు.. యోధురాలు కూడా! అందుకే ఆమెలా యుద్ధ కౌశలాన్ని పెంచుకునేందుకు కత్తిసాము నేర్చుకున్నా. బాడీ లాంగ్వేజ్‌ను అలవాటు చేసుకున్నా. అంతేకాదు.. నాటి మరాఠీ మహారాణులు మాట్లాడే యాస మిస్సవకూడదని ఆరు నెలల పాటు, రోజుకు మూడు గంటల చొప్పున ప్రత్యేకంగా తరగతులు కూడా తీసుకున్నా. తెరపై నా పాత్ర నిడివి తక్కువే అయినా.. ప్రభావవంతమైన సన్నివేశాలుండడంతో ఆయా నైపుణ్యాలు పెంచుకునేందుకు శ్రమ పడాల్సి వచ్చింది. ప్రస్తుతం సినిమాకు వస్తోన్న స్పందన చూస్తుంటే మా కష్టానికి ప్రతిఫలం దక్కినట్లనిపిస్తోంది.. ఇక విక్కీ లాంటి అద్భుతమైన, మంచి మనసున్న నటుడితో తెర పంచుకోవడం మరో అనుభూతి!' అంటోందీ అందాల భామ.

# నిద్ర పట్టకే... 'ద స్లీప్'

సమస్యలు కొందరిని ఆలోచనల్లో పడేస్తాయి. ఆవిష్కరణలకి ఊపిరి పోస్తూ వ్యాపారంలోకీ వచ్చేలా చేస్తాయి. సరిగ్గా ఈ కోవకే చెందుతారు 'ద స్లీప్ కంపెనీ' వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రియాంకా సాలోట్. కోటి రూపాయల జీతాన్ని కాదని పరుపులూ దిండ్ల తయారీతో వందల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. సమస్యలు కొందరిని ఆలోచనల్లో పడేస్తాయి. ఆవిష్కరణలకి ఊపిరి పోస్తూ వ్యాపారంలోకీ వచ్చేలా చేస్తాయి. సరిగ్గా ఈ కోవకే చెందుతారు 'ద స్లీప్ కంపెనీ' వ్యవస్థాపకుల్లో ఒకరైన ప్రియాంకా సాలోట్. కోటి రూపాయల జీతాన్ని కాదని పరుపులూ దిండ్ల తయారీతో వందల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. కంఫర్ట్ టెక్ లీడర్‌గానూ ఎదిగిన ఆమె ప్రస్థానంలోకి వెళితే...

ఆ రోజుల్ని తలుచుకుంటే ఇప్పటికీ భయమే. మొదటి బేబీ పుట్టాక అస్సలు నిద్రపట్టేది కాదు. ఆరునెలలకి తిరిగి ఆఫీసుకి వెళ్లా. ఇటు నిద్రలేక అటు ఉద్యోగంపై శ్రద్ధ పెట్టలేక ఇబ్బందిపడ్డా. ఆ నిద్ర లేని రాత్రుల నుంచి వచ్చిందే 'ద స్లీప్ కంపెనీ' అంటోందీ ఐఐఎం గ్రాడ్యుయేట్. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో ఓ చిన్న పల్లెటూరు ప్రియాంకది. వీళ్ల కుటుంబం చండీగఢ్‌లో స్థిరపడింది. ఇంటర్ వరకూ అక్కడే చదివి ఇంజినీరింగ్‌కి దిల్లీ వెళ్లిందీమె. కానీ ఎందుకో ఆ చదువు అంత ఆసక్తిగా అనిపించేది కాదట. ఆ సమయంలోనే ఫిల్ నైట్ 'షూ డాగ్', వాల్టర్ ఐసాక్‌సన్ రాసిన 'స్టీవ్ జాబ్స్' పుస్తకాలు ఆమె ఆలోచనలకు స్పష్టతను ఇచ్చాయి. నచ్చిందే చేయాలని చెప్పే ఆ పుస్తకాల స్ఫూర్తితో ఐఐఎం-కలకత్తా నుంచి ఎంబీఏ చేసి, జేపీమోర్గాన్ చేజ్‌లో కెరియర్ ప్రారంభించింది ప్రియాంక. అక్కణ్నుంచి సింగపూర్‌లోని ఫ్రాస్ట్ అండ్ సాలివిన్ కంపెనీకి వెళ్లింది. అదీ నచ్చలేదు. 'ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్' మార్కెటింగ్ విభాగంలో అవకాశం వచ్చింది. కొద్దికాలంలోనే పాంపర్స్ విభాగానికి ఇండియా హెడ్‌గా ఎదిగి, ఎన్నో అవార్డుల్నీ అందుకుంది. కథ ఇక్కడే మలుపు తిరిగింది. బాబు పుట్టడం, నిద్రలేమి, సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచన ఆమెను కుదురుగా ఉండనీయలేదు. 'ఓ ధనవంతుడిగా చనిపోవడం పెద్ద విషయం కాదు. నేనేదో సాధించానన్న సంతృప్తితో నిద్రపోవాలి' అన్న స్టీవ్ జాబ్స్ మాటలు ఆమెను బాగా ఆకట్టుకున్నాయి. దాంతో ఉద్యోగానికి రిజైన్ చేసేసింది. 'కోటిరూపాయల పైనే జీతం... ఎవరైనా వదులుకుంటారా' అని అంతా వద్దన్నారు. క్లాస్‌మేట్, భర్త హర్షిల్ మాత్రం తనతోనే ఉన్నాడు.

**వెయ్యికి పైగా ప్రయోగాలు!**

'నిద్రపట్టక సరైన పరుపుకోసం బ్రాండ్‌లన్నీ వెతికా. ఏదీ సౌకర్యంగా అనిపించలేదు. ఆరోగ్యానికి కీలకం నిద్రే కదా. నిద్రలేమితో ఎందరో నానా కష్టాలు పడుతున్నారు. జీవితంలో సుమారు 26 సంవత్సరాలు నిద్రలోనే గడుపుతాం. అందుకే దీన్ని సీరియస్‌గా తీసుకుని మార్కెట్‌ను స్టడీ చేశా. ఈ రంగంలో 1960ల్లో వచ్చిన మెమరీ ఫోమ్ తరవాత చెప్పుకోదగ్గ ఆవిష్కరణ రాలేదు. ఏడాదిన్నరపాటు ప్రపంచవ్యాప్తంగా నిద్రశాస్త్రం గురించిన సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలను కలిశాం. డీఆర్‌డీవో రిటైర్డ్ మెటీరియల్ సైంటిస్ట్ డాక్టర్ త్రిపాఠి సహకారంతో వెయ్యికి పైగా ప్రయోగాలు చేశాం. నా జీవితంలో అది అత్యంత అధ్వాన్న సమయం. ఒక దశలో ఉద్యోగం మాని తప్పుచేశానా అనిపించింది. చివరకు సూపర్ స్ట్రెచీ స్మార్ట్‌గ్రిడ్ టెక్నాలజీ పరుపును రూపొందించారు త్రిపాఠీ. 2019లో కంపెనీ నెలకొల్పి ఈ టెక్నాలజీకి పేటెంట్‌నీ అందుకున్నాం' అంటారామె.

'మా పరుపులో హైపర్ ఎలాస్టిక్ పాలిమర్‌ను ఉపయోగించాం. అంటే- ఉన్నదాని కన్నా పదిరెట్లు ఎక్కువగా సాగి మళ్లీ యథాస్థితికి వస్తుంది. దాంతో బరువు, పడుకునే భంగిమలకి అనుగుణంగా ఉంటూ, సౌకర్యాన్నిస్తుంది. వెన్నునొప్పి ఉండదు. నాణ్యత, మన్నికలో ఎక్కడా రాజీపడలేదు. నిద్రశాస్త్రంలోనే ఇదో విప్లవం...' అంటూ దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. డీ2సీ ద్వారా నేరుగా ఫ్యాక్టరీ నుంచి ఇంటికే డెలివరీ చేయడం, సోషల్‌మీడియా ద్వారా కస్టమర్లతో టచ్‌లో ఉండటం, వంద రోజుల ఉచిత ట్రయల్ ... వంటి విభిన్న అంశాలతో తక్కువ సమయంలోనే వినియోగదారుల్ని ఆకట్టుకోగలిగారు. ప్రధానంగా ఆన్‌లైన్ అమ్మకాలే అయినప్పటికీ పలుచోట్ల ఆఫ్‌లైన్ స్టోర్లనీ తెరిచారు. ప్రారంభించిన నాలుగున్నరేళ్లలోనే వ్యాపారం దాదాపు రూ.500 కోట్లకు చేరింది.



**కృత్రిమ మేధతో...**

'భవిష్యత్తు డీప్ టెక్ ఉత్పత్తులదే' అంటూ సెన్స్ ఏఐ స్లీప్ అనలైజింగ్ పిల్లో ద్వారా మరోసారి మార్కెట్లోకి వచ్చారు ప్రియాంక. 'కృత్రిమ మేధతో పనిచేసే తొలి స్మార్ట్‌గ్రిడ్ పిల్లో ఇది. సెన్స్ ఏఐ అనేది ఆధునిక స్లీప్ ట్రాకింగ్ టెక్నాలజీ. ఇందులో లో-ఎనర్జీ రాడార్ టెక్నిక్‌ని వాడటంతో నిద్రకి ఆటంకం లేకుండానే వినియోగదారుల నిద్రాసమయాన్నీ నాణ్యతనీ శరీర కదలికల్నీ గుండెవేగాన్నీ శ్వాసరేటునీ లెక్కించి యాప్‌కి పంపిస్తుంది. దానిద్వారా ఎవరికి వాళ్లు తమ నిద్రా సమస్యల్ని తెలుసుకుని మంచి నిద్రకోసం తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే ఏఐ ఆవిష్కరణలమీదే దృష్టి పెడతా' అంటోన్న ప్రియాంక గ్లోబల్ కంఫర్ట్ టెక్ పరిశ్రమలో అడుగుపెట్టిన కొద్దికాలంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె ముందుచూపు ప్రశంసనీయమే కదూ!

# విద్యార్థీ డబ్బు లెక్క చూసుకో!

**ఆకాంక్ష, ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6వేలు ఇస్తారు ఇంట్లో. కానీ 20వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది.**

ఆకాంక్ష, ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఖర్చులకోసం నెలకు రూ.6వేలు ఇస్తారు ఇంట్లో. కానీ 20వ తేదీ వచ్చేసరికి వాలెట్ ఖాళీ అయిపోతుంది. డబ్బులంటూ ఇంట్లో మళ్లీ అడుగుతుంది. ఈ పరిస్థితి అమ్మానాన్నల్ని అసహనానికి గురిచేస్తుంటుంది. విద్యార్థులేమో ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్‌మెంట్ అంటే... తల్లిదండ్రులేమో డబ్బు విలువ తెలుసుకునేది ఇంకెప్పుడు అంటారు. ఈ సమస్యకు పరిష్కారమేంటి? కాలేజీ అంటేనే రంగుల ప్రపంచం. చదువులొక్కటేనా... స్నేహితులూ, సరదాలూ, ఫ్యాషన్లూ, సినిమాలూ, షికార్లూ, షాపింగ్‌లూ, వారాంతపు విహారాలూ! వాటితోపాటే ఆర్థిక సవాళ్లు. పిల్లలకు చెలగాటం తల్లిదండ్రులకు ప్రాణసంకటంలా ఉంటుంది పరిస్థితి. ఇది అదుపు తప్పకుండా జాగ్రత్త పడాల్సిందే!

**తల్లిదండ్రులు ఏం చేయాలంటే...**

1. పిల్లల్ని బడ్జెట్ వేసుకోమనండి. అవసరాలు, పొదుపు, సరదాలు... మూడు విభాగాలుగా ఖర్చుల్ని విభజించుకోమనండి.
2. స్నేహితుల్లో ఈరోజు ఒకరు సినిమా అంటే, మర్నాడు ఇంకొకరు షాపింగ్ అంటారు. అన్నింటికీ సిద్ధమైపోకుండా జాగ్రత్త పడమనాలి. వీటికి వెళ్లకపోవడం త్యాగం కాదు, తెలివైన నిర్ణయం. సమయం, డబ్బు రెండూ ఆదా అని వివరంగా చెప్పండి.
3. చాలావరకూ పైచదువులకు రుణాలు తీసుకుంటున్నారు. డిగ్రీ పూర్తవగానే ఈఎంఐ మొదలవుతుంది. అందుకు ఆర్థిక క్రమశిక్షణ అవసరమని చెప్పండి.

**విద్యార్థులు ఏం చేయాలంటే..**

1. ఔటింగ్స్ కోసం కొంత మొత్తం అనుకుని దాన్లోనే ఖర్చు చేయండి.
2. మీ బడ్జెట్ సహకరించకపోతే, బెస్ట్ ఫ్రెండ్ అయినా ఈసారి కుదరదు, తర్వాత చూద్దామని చెప్పండి.
3. చదువు పూర్తవగానే లోన్ తీర్చాలి. అంటే ఉద్యోగం తప్పనిసరి. చదువు ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోండి. చదువు, ఉద్యోగం, డబ్బు... వీటి విషయంలో ప్రణాళిక, క్రమశిక్షణతో ఉండండి.
4. ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చిన మొత్తంలో నెలాఖరుకు రూ.500 మిగిల్చి చూడండి. ఎంత సంతృప్తినిస్తుందో!
5. ఆర్థిక విషయాలు నేర్చుకోవడానికి కాలేజీ రోజులకి



మించిన సమయం ఉండదు. నేటి పొదుపు బాట, రేపటికి ఆర్థిక బాసట.

# పెళ్లి దుస్తులపై పెట్స్..





పెళ్లి జీవితంలో ఒకేసారి వచ్చే వేడుక. అందుకే దీన్ని వినూత్నంగా జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు ఈతరం అమ్మాయిలు. ఈ క్రమంలోనే కొంతమంది వధువులు తమ పెంపుడు జంతువుల్నీ తమ వివాహంలో ఏదో ఒకలా భాగం చేయడం, తద్వారా వాటిపై తమకున్న ప్రేమను చాటుకోవడం చూస్తుంటాం. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ముగ్ధా ఖత్రి కూడా అచ్చం ఇలాంటి ఓ వినూత్న ఆలోచనే చేసింది.

పెళ్లి జీవితంలో ఒకేసారి వచ్చే వేడుక. అందుకే దీన్ని వినూత్నంగా జరుపుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు ఈతరం అమ్మాయిలు. ఈ క్రమంలోనే కొంతమంది వధువులు తమ పెంపుడు జంతువుల్నీ తమ వివాహంలో ఏదో ఒకలా భాగం చేయడం, తద్వారా వాటిపై తమకున్న ప్రేమను చాటుకోవడం చూస్తుంటాం. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ముగ్ధా ఖత్రి కూడా అచ్చం ఇలాంటి ఓ వినూత్న ఆలోచనే చేసింది. స్వతహాగా జంతు ప్రేమికురాలైన ఆమె.. తన పెట్స్‌కే కాదు, వివిధ ప్రమాదాల బారి నుంచి తాను కాపాడిన మూగజీవాలకూ తన పెళ్లిలో భాగం కల్పించింది. ఈ క్రమంలో చిత్రీకరించిన వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా ప్రస్తుతం అది వైరల్‌గా మారింది. ఆమె ఆలోచనను నెటిజన్లు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇంతకీ ముగ్ధ ఏం చేసింది?

ముగ్ధది డేహ్రాడూన్. చిన్న వయసు నుంచే మూగజీవాలంటే జాలి, ప్రేమ ఎక్కువ ఆమెకు! అభం శుభం తెలియని ఆ జంతువులు నిర్లక్ష్యానికి గురవడం, ఆకలికి అలమటించిపోవడం, నిలువ నీడలేక ఇబ్బందులు పడడం చూసి చలించిపోయేది. ఎలాగైనా వీటి సంరక్షణ బాధ్యతలు తాను తీసుకోవాలని భావించిన ముగ్ధ.. 17 ఏళ్ల వయసు నుంచే మూగజీవాల సంరక్షణకు నడుం బిగించింది.

**ఉద్యోగం వదులుకొని మరీ!**

ఈ క్రమంలోనే వీధి కుక్కలు, పిల్లులు, ప్రమాదాలకు గురైన మూగజీవాల్ని అక్కున చేర్చుకొని వాటి కోసం ప్రత్యేకంగా నివాస స్థలాలు ఏర్పాటుచేసేది ముగ్ధ. ఇరుగుపొరుగు వారు, స్నేహితులు, ఇతర స్వచ్ఛంద సంస్థల నుంచి నిధులు సేకరించి వాటి కడుపు నింపడం, ఇతర కనీస సౌకర్యాలు సమకూర్చడం.. వంటివి చేసేది. ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగంలో స్థిరపడినా.. కొన్నాళ్ల పాటు అటు ఉద్యోగాన్ని, ఇటు మూగజీవాల సంరక్షణనూ బ్యాలన్స్ చేస్తూ వచ్చిందీ యానిమల్ లవర్. కానీ దీనివల్ల జంతు సంరక్షణపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నట్లు గమనించిన ముగ్ధ.. ఆపై ఉద్యోగాన్నీ వదిలేసి మూగజీవాల సంరక్షణకే తన పూర్తి సమయాన్ని కేటాయించింది. ఈ క్రమంలోనే 'హీలింగ్ సాథీ' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది. కుక్కలు, పిల్లులు, ఇతర మూగజీవాలకు నివాస స్థలాలు ఏర్పాటుచేయడం, ఆహారం అందించడం, ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం.. వంటివి ఈ ఎన్జీవో విధులు. అంతేకాదు.. ప్రత్యేక అవసరాలున్న జంతువులు, వివిధ ప్రమాదాల్లో గాయాల పాలైన మూగజీవాల్ని అక్కున చేర్చుకొని.. వాటికి తగిన చికిత్స అందించి అమ్మగా సాకుతోందీ పెట్ లవర్. ఇక మూగజీవాల సంరక్షణపై అందరిలో అవగాహన కల్పించడానికి పలు కార్యక్రమాలూ నిర్వహిస్తోంది ముగ్ధ.

**పెళ్లి దుస్తులపై ప్రత్యేకంగా!**

ఇలా ఇప్పటివరకు సుమారు రెండు వేలకు పైగా మూగజీవాల్ని కాపాడి వాటి సంరక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తోంది ముగ్ధ. అంతటితో ఆగకుండా వాటిపై తనకున్న ఇష్టాన్ని ఇటీవలే మరో రూపంలో బయటపెట్టింది. ఈ మధ్యే పెళ్లి పీటలెక్కిన ముగ్ధ.. ఇన్నేళ్లుగా తాను కాపాడిన మూగజీవాల్నీ తన పెళ్లిలో భాగం చేయాలనుకుంది. ఈ క్రమంలోనే ఓ వినూత్న ఆలోచన చేసింది. ఎరుపు రంగు భారీ ఎంబ్రాయిడరీ లెహెంగాలో నవవధువుగా ముస్తాబైన ఈ పెట్ లవర్.. అదే రంగు షీర్ వెడ్డింగ్ వెయిల్‌ను ధరించింది. అయితే దానిపై తాను కాపాడిన కుక్కలు, పిల్లుల బొమ్మల్ని గోల్డ్ జరీతో ఎంబ్రాయిడరీ చేయించుకుంది. ఇదిలా ఉంటే.. పెళ్లి మండపంలోకి నడిచొచ్చే క్రమంలో తెలుపు రంగు చద్దర్ దుపట్టాను ఎంచుకున్న ఆమె.. దానిపై తాను కాపాడిన మూగజీవాల పాదాల అచ్చుల్ని ముద్రించుకొని ప్రత్యేకంగా కస్టమైజ్ చేయించుకుంది. 'ప్రేమ, ఐకమత్యంతోనే మూగజీవాల్ని కాపాడచ్చ'న్న సందేశం వచ్చేలా ఎంబ్రాయిడరీతో హంగులద్దింది ముగ్ధ.

**యాక్సెసరీస్‌పై ఇలా!**

అంతేకాదు.. ఇక చేతికి అలంకరించుకున్న కలీరాల్నీ తనకిష్టమైన కుక్కలు, పిల్లుల ముఖాలు-పాద ముద్రలు, తన పెట్స్ పేర్లతో ప్రత్యేకంగా డిజైన్ చేయించుకుంది. ఇక తన పెళ్లిలో అన్నింటికంటే హైలైట్ అయిన విషయం ఏంటంటే.. తాను మొదట కాపాడిన టార్జాన్ అనే కుక్క చేతుల మీదుగా వెడ్డింగ్ రింగ్స్ అందుకొని.. వధూవరులు వాటిని ఒకరికొకరు తొడిగించుకోవడం విశేషం. ఇలా తన వివాహంలో మూగజీవాలపై తనకున్న అమితమైన ప్రేమను చాటుకుంది ముగ్ధ. ఆమె వినూత్న ఆలోచన చూసి పెళ్లికొచ్చిన వారంతా ఆమెను అభినందించారు. మరోవైపు తన పెళ్లిలో మూగజీవాలకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వీడియోగా చిత్రీకరించి ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా.. నెటిజన్లూ ఈ పెట్ లవర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియోను మీరూ చూసేయండి!

## దేవరకొండ ఖిల్లా గుట్టపై పోటెత్తిన జనం

### అంత శివనామస్మరణ.. శంభో శంకర అంటూ మెట్లపై నడుచుకుంటూ వెళ్లిన భక్తులు
### ఖిల్లా గుట్టపై ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న శివ భక్తులు

దేవరకొండ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని దేవరకొండ ఖిల్లా గుట్టపై శివ భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. శివనామ స్మరణ చేసుకుంటూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద వయసున్న వృద్ధులు కూడా శివనామ స్మరణ చేస్తూ పురాతన కాలం నాటి శివాలయాన్ని,



రామాలయాన్ని దర్శించుకున్నారు. ఖిల్లా గుట్టపై ఉన్న శివాలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఇబ్బందులు పడి కూడా ఆ శివయ్యను దర్శించుకుంటే పుణ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. అతి ప్రాచీన పురాతనమైనటువంటి శివాలయాన్ని అభివృద్ధి చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఖిల్లా గుట్టపై ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ అమితమైన శివయ్య మీద భక్తితో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటూ శివయ్యను దర్శించుకుని ఆశీస్సులు పొందుతున్నారు. ఇలాంటి పురాతనమైనటువంటి దేవాలయాలను ఖిల్లా గుట్టను అభివృద్ధి చేసుకుంటే బాగుంటుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నాయకులు, సంబంధిత అధికారులు ఖిల్లా గుట్టపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తే పర్యాటక ప్రాంతంగా సందర్శించడానికి కూడా బాగుంటుందని భక్తులు కోరుతున్నారు అలాగే ఖిల్లా గుట్టపై ఉన్నటువంటి కోనేటి సరస్సులు కూడా అభివృద్ధి చేసుకుంటే పుణ్య స్థానాలు ఆచరించిన భక్తులు శివాలయాన్ని, రామాలయాన్ని దర్శించుకోవచ్చు అని మనవి చేస్తున్నారు ఎర్రటి ఎండలో కూడా లెక్కచేయకుండా శంభో శంకర అంటూ శివాలయాన్ని ఆ పరమశివుని దర్శించుకుని పునీతులవుతున్నారు కాబట్టి ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఒకసారి నాయకులు కూడా ఆలోచన చేయాలని భక్తులు సూచిస్తున్నారు.

## రూ.20 లక్షల బంగారు కిరీటాలు అందజేసిన జయశేఖర్ దంపతులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 26,( సాక్ష్యం న్యూస్ )
మోతెగడ్డ వీరభద్రుడికి రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ దంపతులు అందజేశారు. బుధవారం బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం



సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్, తదితరులు ,పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 26(సాక్ష్యం న్యూస్)
వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది. ఎన్నికల విధులు నిర్వహించడానికి మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఏపీవో , పిఒ, ఓపిఒ, మైక్రో





అబ్జర్వర్లు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి తొ చేరుకోవడం జరిగింది. తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది. ములుగు జిల్లాలో 09 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని అధికారు లు తెలిపారు. ములుగు కలెక్టరేట్ కార్యాలయ%శీ% నుండి బుధవారం బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించారూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేలా అన్ని చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం పోలింగ్ కేంద్రం 75.పిఒ వేణుగోపాల్. ఎన్నికల సిబ్బంది హరీష్ సతీష్. తిరుపతి. పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహా జాతరతో రాజన్న క్షేత్రం జనసంద్రం

- రాజన్నను దర్శించుకున్న లక్షలాది భక్తులు
- స్వామివారికి ప్రత్యేక పూజలు
- ప్రాంగణంలో జాగారాల జోరు
- ఆకట్టుకున్న శివార్చన
- స్వామి వారి సేవలో ప్రముఖులు
- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- పోలీసుల భారీ బందోబస్తు
- కలెక్టర్, ఎస్పీల పర్యవేక్షణ
- రాజన్న సేవలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ కవిత

వేములవాడ, ఫిబ్రవరి 26, (సాక్ష్యం):
దక్షిణ కాశి వేములవాడ శ్రీరాజరాజేశ్వం స్వామివారి క్షేత్రం బుధవారం మహా శివరాత్రితో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు, గుడిచెరువు, జాతరగ్రౌండ్ రెండ్రోజులుగా భక్తుల బసతో నిండిపోయింది. ఆధ్మాత్మిక పట్టణమైన వేములవాడలో నిర్వహించిన జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వచ్చారు. పట్టణంలోని ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయలు భక్తుల కొనుగోళ్లతో సందడిగా మారింది. జాతరకు వచ్చిన భక్తులు జాత్రాగ్రౌండ్, పట్టణవీధుల్లో కలియ తిరుగుతూ ఆధ్యాత్మికతలో మునిగి తేలారు. పట్టణంలోని ఎలాంటి వాహనాలను అనుమతించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర సందర్భంగా రాజన్నను దర్శించుకున్న భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవచేసుకున్నారు. వాసవి సేవ సమితి ఆధ్వర్యంలోమూడు రోజులపాటు అన్నదానం నిర్వహించారు. సత్యసాయిస్వచ్ఛందసంస్థలు, కంపెనీలు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్లప్యాకెట్లు అందించారు. పలువురు భక్తులు ఉచితంగా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని సేవ చేశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా సందీప్ కుమార్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈవో వినోద్ నిరంతరం పర్యవేక్షించారు.

### మహా శివరాత్రి పూజలు

మహాశివరాత్రి పర్వదినము రోజున భక్తులకు స్వామి వారి లఘు దర్శనము, రా 11-00 గం ల నుండి ఉదయం 1-30 ని.ఎల వరకు పురజనులకు సర్వదర్శనం, 01-30 ని ల నుండి 2-30 ని.ఎల వరకు దాతలు, స్థానిక అధికారులకు దర్శనం, 03-30 ని ల నుండి 3-40 గం.ఎల వరకు ఆలయ శుద్ధి-





మంగళవాయిద్యాలు, ఉదయం 03-40 ని ల నుండి 4-20 ని ల వరకు వరకు సుప్రభాతం, ఉ గం 04-30 ని ల నుండి ఉ 6-00 గం ల వరకు ప్రాతఃకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనము, సా గం.ఎ 06-05 ని.ఎలకు శ్రీ స్వామివారి కళ్యాణమండపంలో మహాలింగార్చన,11-35 ని లకు లింగోద్భవ కాలమందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించారు. శివదీక్షాపరులు మాలవిరమణ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీగా తరలివచ్చారు. వీరి రాక సందర్భంగా పట్టణవీధులు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. శివనామస్మరణలు... భక్తిగీతాలపనలతో వీధులు మారుమ్రోగాయి. ఈసందర్భంగా పలువురు శివభక్తులు శివుడి వేషాదరణలో ఆకట్టుకున్నారు. చేతిలో త్రిశూలం, డమరుకంతో నృత్యాలుచేశారు. గర్భగుడిలో స్వామివారిని ప్రత్యేక స్పర్శదర్శనం ద్వారా దీక్షవిరమించారు. శివదీక్షపరులు ఆలయానికిచేరుకోవడంతో సాధారణ భక్తుల దర్శనాలు నిలిపివేశారు. రాజన్న ఆలయ అనుబంధ దేవాలయాలైన బద్దిపోచమ్మ, శ్రీభీమేశ్వరాలయాలతో పాటు నగరేశ్వర, కేదారేశ్వరాలయాల్లో భక్తులరద్దీ నెలకొంది. రాజన్న ఆలయంలో దర్శించుకున్నభక్తులు బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించుకుని పూజలు నిర్వహించారు. అనుబంధ దేవాలయాల్లోఆలయ యాంత్రాంగం సౌఖర్యాలను కల్పించారు.

### కోలాహలంగా పట్టణ వీధులు

రాజన్న సన్నిధిలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణానికి పలుప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరళివచ్చారు. కోరుట్ల బస్టాండ్ నుంచి ప్రధానదారితో పాటు ప్రధానబస్టాండ్నుంచి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి రావడంతో పట్టణంలోని వీధులన్నీ సంద్రంగా మారాయి. జాత్రాగ్రౌండ్, గుడిచెరువు, జగిత్యాల బస్టాండ్ ప్రాంతాల్లో భక్తులు పోటెత్తారు. జాతర ప్రాంతాల్లో అమర్చిన సిసికెమారాల పుటేజ్లను ఆలయ ఓపెన్ స్లాబ్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించారు. సాయంత్రం ఆలయంలో స్వామివారి



కల్యాణమండపంలో మహాలింగార్చన జరిగింది. రాత్రి లింగోద్భవ సమయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకముల ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### భక్తిశ్రద్ధలతో జాగారాలు.. అలరించిన శివార్చన

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో భక్తులుజాగారాలు ప్రారంభించారు. శివరాత్రి రోజున నిష్ఠతో ఉపవాస దీక్ష చేస్తే పుణ్యఫలం వస్తుందని భక్తుల ప్రగాఢనమ్మకం. రాజన్న ఆలయంలో శివుని చెంత దూపదీపాలు, నైవేద్యాలతో జాగారాలు చేయడం అనవాయితీ. పరమేశ్వరుడికిఅత్యంత ప్రీతికరమైన ఉపవాస జాగారాలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ ఆవరణలోని గుడిచెరువులోప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేదిక ముందు భక్తులు. జాగారాలు చేశారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తులుగోగుపూలు, కందగడ్డలతో వారు బస చేసేనచోటనే.. జ్యోతులు వెలిగించుకుని జాగారాలు చేశారు. తెల్లవారుజాము వరకు శివార్చన నిర్వహించారు.

### దర్శించుకున్న ప్రముఖులు

మహా శివరాత్రి పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ కవితలు దర్శించుకున్నారు వారినీ అర్చకులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాజన్న సన్నిధిలో లింగార్చన ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగార్చన పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిదులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక భావాన్ని కలిగించేందుకు ఆలయ పార్కింగ్ స్థలంలో శివార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కళాకారులు వారి కళలను ప్రదర్శించారు. భక్తి గీతాలు, జానపద పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి, భరత నాట్యం, శివ తాండవం వివిధ నాటకాలు ప్రదర్శించి, భక్తులను అలరింపజేశారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చర్యలు చేపట్టారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.

## ఏజెన్సీ ప్రాంతంలో జోరుగా మద్యం విక్రయాలు

### ఎన్నికల కోడ్ నిబంధనలకు తూట్లు

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 26 సాక్ష్యం న్యూస్ :
ఎమ్మెల్సీ ఎన్నికల నేప థ్యంలో ప్రభుత్వం గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం విక్రయాలను నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేసిం ది. ఈ నేపథ్యంలో రెండు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వైన్స్ షాపులను అధికారులు బంద్ చేయించారు. ఇంత వరకు బాగానే ఉన్న రాత్రి నుంచి జిల్లాకేంద్రంతో పాటు ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో బెల్ట్ షాపులు జోరందుకున్నాయి. ఇటీవల ప్రభుత్వం మద్యం విక్రయాలపై రేట్లు పెంచగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపుల్లో డబుల్ రేట్లకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల ముందుగానే వైన్స్ షాపుల్లోని మద్యం నిల్వలు బెల్ట్ షాపుల లోకి చేరాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 48 గంటల పాటు మద్యం విక్రయాలను నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో విచ్చలవిడిగా అధిక రేట్లకు మద్యం విక్రయాలుకొనసాగుతున్నాయి. బెల్టాపులపై ఓ కన్నేసి ఉంచాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో సంబంధిత షాపుల వారికి కాసుల పంట పండుతున్నది. వైన్స్ షాపుల యజమానుల అండ, అధికారుల సహకారంతోనే బెల్ట్






షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అ ధికారులు స్పందించి బెల్టాపుల బెండు తీయాల్సిన అవసరం ఉంది.
ఎన్నికలు కోడ్ అమలులో ఉన్న నేడు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండడంతో సంబంధిత పోలింగ్ కేంద్రాల సమీపంలో బెల్ట్ షాపులు తెరిచి ఉంచి జోరుగా 0 విక్రయాలు జరుపుతున్న ఎక్స్చేంజ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. రాత్రి 11 దాటిన జోరుగా అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. గ్రామంలో బెల్ట్ షాపులను నివారించాలని గ్రామస్తులు మహిళలు కోరుతున్నారు

## శివార్చన కార్యక్రమంలో అలరించిన మణిపూర్ నృత్య ప్రదర్శన

వేములవాడ, ఫిబ్రవరి 26, సాక్ష్యం:
దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న మహాశివరాత్రి మహొూత్సవ వేడుకల్లో భాగంగా శివార్చన కార్యక్రమాన్ని మామిడి హరికృష్ణ నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే శివార్చన కార్యక్రమంలో సుమారు 2000 మంది కళాకారులు తమ కళా నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. గత రెండు రోజులుగా శివార్చన కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. మణిపూర్ రాష్ట్రానికి చెందిన డాక్టర్ శ్రీవల్లి, కుందానిక ఆధ్వర్యంలో నిర్వహించిన మణిపూర్ సాంప్రదాయ నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. సుమారు 2800 వందల కిలోమీటర్ల దూరం నుండి వేములవాడ ప్రాంతానికి విచ్చేసి రాజన్న సన్నిధిలో నిర్వహిస్తున్న శివార్చన కార్యక్రమంలో వారి కళా ప్రదర్శనను నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రానికి చెందిన కళాకారులు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలను రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు.



# పాలకుర్తి సోమేశ్వరుడి భక్తులకు 50వేల వాటర్ బాటిల్స్ పంపిణీ

### హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు త్రాగు నీరు అందించేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం



హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50,000 వాటర్ బాటిల్స్ ను ఝాన్సీ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. భక్తులకు నీటి అవసరాలు తీర్చడంలో సహాయం చేయాలని లక్ష్యంగా ఈ నీటిని అందజేస్తున్నామన్నారు. భక్తులు శాంతియుతంగా పూజలు చేసి,తమ ప్రస్థానంలో నీటి కష్టాలను ఎదుర్కోవద్దు అన్న ఉద్దేశంతో భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, ధరావత్ సురేష్ నాయక్,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సోమేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఝాన్సీ రెడ్డికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు ముఖ్యంగా భక్తి ,ఆధ్యాత్మికతను పెంచుకుని అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని, స్వామి దయతో ఆత్మ శాంతిని పొందాలని ఆకాంక్షించారు.

## భక్తులకు పండ్లు పంపిణీ చేసిన యువ నేతాజీ ఫౌండేషన్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగావరంగల్ యువ నేతాజీ ఫౌండేషన్‌హాఆధ్వర్యంలో వరంగల్ స్టేషన్ రోడ్డులో ఉన్న ఆకారపు గుడిలో భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయంనకు వచ్చిన సుమారు1000 మంది శివ భక్తులకు అరటి పండ్లు, అంగూర, ఖర్జూర, చెర్రీస్, సంత్రాలు 5 రకాల పండ్లును పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహక కమిటి తెలిపింది. ఈ కార్యక్రమంలో బీజెపీ నాయకులు గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, ఇంతేజర్గంజ్ సీ.ఐ యం.ఏ షుకూర్, వరంగల్ ట్రాఫిక్ సీ.ఐ రామకృష్ణ, ఆకారపు గుడి అయ్యగారు లంక శివ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,



కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సిరిపోతుల రవికుమార్, కన్నె జశ్వంత్, కనుకుంట్ల రంజిత్, చెన్నూరు వంశీ,హాసృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మెదక్ జిల్లా ప్రతినిధి 26 ఫిబ్రవరి సాక్ష్యం

బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ఓటర్లు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం






జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ముగ్గురు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందనిఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తగు సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు తూఫ్రాన్ జయచంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, డిఇఓ రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత పోలింగ్ నిర్వహించే సిబ్బంది పాల్గొన్నారు.

## ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం



ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుకు ఆశీర్వచనం అందించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణలో మహా శివరాత్రి పర్వదినం నిర్వహిస్తున్న పెద్ద పట్నం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తదనంతరం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం చేసిన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలను స్వయంగా తిరుగుతూ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనం అందరికి అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయం. భక్తులకు ఆహారం అందించడం వారి కష్టాలను తీర్చడం మన బాధ్యత. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు తేవాలని మనం ఇక్కడ వచ్చాం. శివరాత్రి రోజు ఒక పుణ్యకార్యంగా, అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని, ప్రజలు ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో ఘనంగా మహాశివరాత్రి జాతర

### – పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

మెదక్ జిల్లా ప్రతినిధి
26 ఫిబ్రవరి సాక్ష్యం

ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు,



ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు.. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి గారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు. భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు. ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర




వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉ ంటాయన్నారు.
ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉ ండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగాళ్ళు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాంమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి**

**రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి,
26 ఫిబ్రవరి, సాక్ష్యం:

శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబం సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఇంతకుముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి లో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో





కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే దంపతులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి



నియోజకవర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు – పద్మ దంపతులు పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు వారి అర్చక బృందం, గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోశాల, కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూశివరాత్రి పర్వదినం రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ, చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రార్థించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే కొద్దిసేపు వడ్డించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో బుద్దారం గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి ఎం జి యువసేన సభ్యుల ఆధ్వర్యంలో పబ్బ మహేష్ గుప్తా 46వ జన్మదిన వేడుకలు!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 46వజన్మదినం సందర్భంగా పీఎంజి యువసేన సభ్యులు ఉసిరిక పల్లి కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, మరియు పీఎంజి యువసేన సభ్యులు బేతాన్ని అనాధ ఆశ్రమంలో నిత్యవసర




సరుకులు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఫ్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు జిల్లా బిఆర్ఎస్ నాయకులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు భారీ ఎత్తున శాలువాలతో సన్మానించి పబ్బమహేష్ గుప్తకు 46వజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## వేయి స్తంభాల ఆలయంలో ఎంపీ డా.కడియం కావ్య ప్రత్యేక పూజలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్):

పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ



నగరంలోని చారిత్రాత్మకమైన వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ పార్లమెంట్‌హా సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈహా సందర్భంగా రుద్రేశ్వరుడికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. మొదటగా ఆలయానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలు చేసిన తర్వాత అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, మహాదాశీర్వచనం అందజేశారు. అనంతరం సిద్దేశ్వరాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. పరమ శివుడు రాష్ట్ర ప్రజలను సంతోషంగా చూడాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర




ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్న భక్తులకు ఆ దేవదేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా వుండాలనిహా కోరుకున్నారు. చరిత్రాత్మకంగా ఎంతో ప్రసిద్ధి చెందిన వేయి స్తంభాల గుడి అభివృద్ధి కృషి చేస్తాను ఎంపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని దంపతులు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్‌హా పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి – సతీమణి నాయిని నీలిమ రెడ్డి,కుమార్తె అల్లుడు డాక్టర్ శ్రీ గోదా విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా నగరంలోని వేయి స్తంభాల శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని,శ్రీ సిద్దేశ్వర స్వామి దర్శించుకొని ,అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా మహా శివరాత్రిని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

## మహాశివ రాత్రి ఆధ్యాత్మిక జాగృత రాత్రి

### – ప్రఖ్యాత చితకారులు రుస్తుం

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ లో బుధ వారం శివోహం క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించి,అందరికి మహాశిరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగలు సంస్కృతిని కళావంతం చేస్తాయని మహాశివరాత్రి నాడు ఓం నమః శివా య పంచాక్షరి జప నాదంతో అనుకు న్నవి నెరవేరాలని కోరుకుంటూ,అభద్ర తా భావాలను అధిగమిస్తూ,ఆధ్యాత్మి క భక్తి భావనలో పునీతులై భక్తులు ప్రతి జీవిలో శివశక్తి,సర్వేశ్వర విశ్వేశ్వర ఈశ్వర తత్వాన్ని దర్శించుకొని సోదర భావం,సహజీవనం, ఐకమత్యంతో మె దులుతారు. తద్వారా సమాజం వాసు ధైక కుటుంభంగా ప్రపంచ నలుమూల లు యుద్దాలు కరువు కాఆటకాలు ని రుద్యోగ సమస్యలు సమసిపోయి సక లజనులు సోదరభావం ఎదుటివారి భావాలు గౌరవిస్తూ సుఖసంతోషాల తో శాంతిభద్రతలతో కష్ట సుఖాల్లో ఐక్యం గా ఉండాలని,తెలంగాణలో



భక్తి పార వశ్యం ఆధ్యాత్మిక ఆర్థిక వనరుల సం క్షేమాలు అందరికి అందుతున్న తీరు భారతదేశానికి ఆదర్శం కావాలని దేశ భక్తులు సేవాతత్పరులు,శాంతికాము కులు,సజ్జనులు భిన్నత్వంలో ఏకత్వం ఐక్యతను కోరుకుంటున్నారని మాన వతా చిత్రకారులు రుస్తుం తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం,నైరుప్య చిత్రకారుడు నహీంరుస్తుం,అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం,ఎండి సాధిక్ తదితరులు పాల్గొని మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థుల గెలుపు ఖాయం

### –బిజెపి జిల్లా నేత తొడుపునూరి వెంక టేశం



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం ఖాయమని బిజెపి జిల్లా నేత తొడుపు నూరి వెంకటేశం అన్నారు.కాంగ్రెస్ అ భ్యర్థులు ఓటమి చెందడం ఖాయమనే ది సిఎం వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.బీజేపీ ఎంఎల్ సి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు ఖాయమైందని,మెజార్టీ పై దృష్టి సారిం చామన్నారు.ఇద్దరు బీజేపీ అభ్యర్థు లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరా రు.గతంలో గెలిచిన నాయకులు ఓటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయలే దన్నారు.దేశంలో,రాష్ట్రంలో బిజెపి ప్రభంజనం నడుస్తుందని,రానున్న రోజుల్లో అన్ని ఎన్నికల్లో బిజెపి దే విజ యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాల న పడకేసిందని,హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందర న్నారు.బిఆర్ఎస్ పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమన్నారు.మోడీ పాలన లో దేశ ప్రజలు సంతృప్తి తో ఉన్నారని అన్నారు.కేంద్ర బడ్జెట్ పేద,రైతులు, మహిళలు,కుల వృత్తులు ఇలా అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉ ందన్నారు. ఎన్నిక ఏదైన విజయం బిజెపి దే అన్నా రు.రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బిజెపి అభ్యర్థులు విజయం సా ధించబోతున్నారని అన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరి ధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1),2016,యాక్ట్,22 (1) (ఎ )నుండి (ఎఫ్ )మరియు 22 (2) (ఎ) %డ% ( బి), మరియు 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నేం 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 27-02-2025 ఉదయం 6:00 నుండి 14-03-2025 ఉదయం 6



గంటల వరకు ఆమలులో వుంటుందని కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు,ర్యాలీలు,రాస్తారోకో లు,సభలు,సమావేశాలు నిర్వహించ కూడదని పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధి కారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థ లు,కార్యాలయాలను మూసి వేయా లని ఒత్తిడి,బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుం టామన్నారు మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీ సులకు అన్ని వర్గాల ప్రజలు సహకా రం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.
సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 27-02-2025 ఉదయం 6 గంటల నుండి 14-03-2025 ఉ దయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 20 16, యాక్ట్, సెక్షన్ 55 ది (ఎ), 45 డిబి (ఎ), 65 డిబి (ఎ), 30 పోలీస్ యాక్ట్ 1861,రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూష న్,(రెగ్యులేషన్,కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.చిన్నపిల్లలు, వృద్ధులు,రోగులు,విద్యార్థుల విద్యా భ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియో గంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిం దన్నారు.మైక్ సెట్ వినియోగం తప్పని సరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసి పి అధికారుల అనుమతి పొందాలని సూచించారు.పై నిబంధనలు ఉల్లం ఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.నిబంధనలు ఉల్లంఘిం చిన వారిపై సెక్షన్ 223 బి ఎన్ ఎస్, సెక్షన్ 70(ఎ),70(బి) 70 సి,76,సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.

# ఏడుపాయల్లో జోరుగా కల్తీకల్లు విక్రయాలు

## ఎక్సైజ్ అధికారులందరూ అందరు అక్కడే

### జోరుగా కల్తీకల్లు దందా

### ఏడుపాయల ఏనేకపల్లి పల్లి చౌరాస్తాకు వర్తించని ఎలక్షన్ కోడ్

- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయలలో కల్తీకల్లు విక్రయాలు య థేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు కల్లు వ్యాపారులు ధనార్జ నే ధ్యేయంగా స్వచ్ఛమైన కల్లుకు బదులు వివిధ రకాల ప్రా ణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును త యారు చేస్తూ.. గ్రామీణ, పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగా టం ఆడుతున్నారు.

సాక్ష్యం (పాపన్నపేట ఫిబ్రవరి 26):

**దుకాణాలు, డిపోలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు**

విక్రయాలు య థేచ్ఛగా సాగుతున్నాయి. కొందరు కల్లు వ్యాపారులు ధనార్జ నే ధ్యేయంగా స్వచ్ఛమైన కల్లుకు బదులు వివిధ రకాల ప్రా ణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును త



యారు చేస్తూ.. గ్రామీణ, పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగా టం ఆడుతున్నారు. ఏడుపాయల లో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా కొనసాగుతున్నా.. ఎక్సైజ్ అధికారు లు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నారే తప్ప కఠిన చ ర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**పలు రకాల మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ..**

జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లులో అల్ఫాజోలం, డైజోఫామ్, క్లోరో హైడ్రేడ్ లాంటి ప్రమాదకరమైన మత్తు ప దార్థాలను ఉపయోగిస్తూ వ్యాపారులు కల్తీ కల్లును తయా రు చేస్తున్నారు. గతంలో కల్తీ కల్లు తయారీలో వ్యాపారులు డైజోఫామ్ క్లోరోహైడ్రేడ్ లాంటి మత్తు పదార్థాలను ఉప యోగించేవారు. వీటి లభ్యత తగ్గడం.. ధర ఎక్కువగా ఉండ దంతో ఇటీవలి కాలంలో అల్ఫాజోలం అనే మత్తు మందు ను ఎక్కువగా ఉపయోగించి కల్లును తయారు చేస్తున్నారు. కొద్దిపాటి కల్లులో నీల్లు పోసి మ త్తుమందు కలిపిన అనంతరం తియ్యగా ఉండేందుకు చెక్రీ న్ పౌడర్, పులుపు కోసం ఈస్ట్ పౌడర్, నురుగు కోసం కుం కుడు రసం పోస్తున్నారు. మరిన్ని హానికరమైన పదార్థాలను కూడా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఉమ్మడి జి ల్లాలోని అన్ని కల్లు దుకాణాల్లోనూ కల్తీ కల్లే విక్రయిస్తున్నారు. గతంలో పలు కల్లు దుకాణాలలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేసి టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షించగా క్లోరో హైడ్రైడ్ ఉన్నట్లుగా గుర్తించారు. అంతే కాకుండా పాపన్నపేట మండలాల్లో పలు కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు తయారీకి ఉ పయోగించే అల్ఫాజోలం, డైజోఫామ్ లాంటి మత్తు పదార్థాలను ఎక్సైజ్ పోలీసులు రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో పలువురు వ్యాపారులు ప్రమాదక ర మత్తు పదార్థాలను కల్లులో వినియోగిస్తూ జోరుగా కల్తీ కల్లు తయారు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

**ఉమ్మడి జిల్లా అంతటా ఇదే పరిస్థితి**

కల్తీ కల్లు విక్రయాలు జో రుగా సాగుతున్నాయి. పొద్దంతా పని చేసి అలసిన కష్టజీవు లు తమ అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటా రు. దీనిని అదనుగా భావిస్తున్న పలువురు కల్లు వ్యాపారు లు మత్తు పదార్థాలతో కృత్రిమ కల్లును తయారు చేస్తూ ప్ర జలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్తీకల్లుకు యువకులు, కూలీలు బానిసలవుతున్నారు. తెలి సీ తేలియని వయసులో కల్లు తాగడం అలవాటుకు చేసుకొ ని మత్తుకు బానిసలవుతున్నారు. గతంలో గ్రామాల్లో స్వచ్ఛ మైన కల్లు లభించేది. ఇప్పుడు అంతటా కల్తీ కల్లే రాజ్యమే లుతోంది. దీనికి అలవాటు పడిన వారు మానసికంగా, శారీ రకంగా కుంగిపోతున్నారు. దీంతో చిన్న వయసులోనే మోకా ళ్లు, కీళ్ల నొప్పులు, బుద్ధి మందగించడం, బీపీ, షుగర్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు. ఈ కల్తీ కల్లు దొరకని సమయంలో మానసికంగా కుంగిపోతూ ఎం దరో ఆసుపత్రుల పాలైన ఘటనలూ అనేకం ఉన్నాయి.

## కల్లు దుకాణాలపై నిఘా కరువు

ఉమ్మడి జిల్లాలోని కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కా ర్యాలయాల అధికారులు కల్లు దుకాణాలలో కల్తీ కల్లు విక్ర యాలు జోరుగా సాగుతున్నా 'మాములు'గానే తీసుకుంటు న్నారు. ఎక్సైజ్ నిఘా విభాగం అధికారులు దాడులు చేస్తు న్న సమయంలో కల్లు దుకాణాల్లో క్లోరోహైడ్రేట్, అల్ఫాజోల ం వంటి మత్తు పదార్థాలు లభ్యమవుతుండడం స్థానిక స ర్కిల్ ఎక్సైజ్ పోలీసుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు సర్కిల్ కార్యాలయాల అధికారులను, సిబ్బందిని అలర్ట్ చేసి కల్లు దుకాణాలపై ఎ ప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉంది. భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## శివ నామస్మరణతో మారుమోగిన శైవాలయాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శైవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రసిద్ధ శైవ క్షేత్రాలైన పాలకుర్తి సోమేశ్వరాలయం, రుద్రేశ్వరాలయం, వేయిస్తంభాల



హన్మకొండలోని సిద్ధేశ్వరాలయం, మెట్టు రామలింగేశ్వరస్వామి, గణపురం కోటగుళ్లు, రామప్ప ఆలయం, ఐనవోలు మల్లిఖార్జున స్వామి, కోడవటూరు సిద్దేశ్వరాలయం, కాళేశ్వరంలోని ముక్తీశ్వరాలయం, వరంగల్లోని కాశీ విశ్వేశ్వరాలయం, భద్రకాళి ఆలయం, కురవి వీరభద్ర స్వామి ఆలయం, కొత్తకొండ వీరభద్రుడి ఆలయంతో పాటు బయ్యారం, కొత్తగూడ, గూడురు మండలాల్లోని శివాలయాల్లో లక్షలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.స్వయంభూ ఆలయాల్లో ప్రసిద్ధి చెందిన పాలకుర్తి సోమేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. మెట్ల మార్గం నుంచి పైకి వెళ్లే క్యూలైన్లలో వేలాది మంది భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. వేయిస్తంభాల ఆలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసిన క్యూ లైన్లులో కిక్కిరిసిపోగా హన్మకొండ చౌరస్తా వరకు భక్తులు లైన్లలో నిలబడటం కనిపించింది. కాళేశ్వరం ముక్తీశ్వరాలయానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు మహారాష్ట్ర, ఛత్తీష్ ఘడ్ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.త్రివేణి సంగమంలో



స్నానమాచరించిన భక్తులతో గోదావరి పరీవాహకం అంతా భక్తులతో నిండిపోయింది. కురవి వీరభద్రుడు, రామప్ప, కోటగుళ్లు, కొడవటూరు, మెట్టు రామలింగేశ్వరస్వామి, సిద్ధేశ్వరాలయంలో భక్తులు ఉదయం 4 గంటల నుంచే క్యూలైన్లలో నిల్చుని స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.
కాళేశ్వరం ముక్తీశ్వరాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రామప్ప, వేయిస్తంభాల ఆలయం, మెట్టురామలింగేశ్వరస్వామి గుట్ట, హన్మకొండ హయాగ్రీవాచారి గ్రౌండ్లో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కళా నృత్య ప్రదర్శనలు, శివుడి మహోన్నత్యాన్ని తెలియజేసే ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## స్వచ్ఛ సర్వేక్షణ్-2024 సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌లో జాతీయస్థాయిలో గ్రేటర్ వరంగల్ నగరానికి 4వ ర్యాంక్

వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ):
స్వచ్ఛ సర్వేక్షణ్–2024 (ప్రస్తుతం) సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగం (పౌరుల స్పందన) జాతీయ స్థాయి లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రస్తుతం 4 వ స్థానం దక్కి ముందంజలో ఉన్నాము. దేశవ్యాప్తంగా టాప్ 100 యు ఎల్ బి లు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో సాధించిన స్కోరు ఆధారం గా కేంద్ర ప్రభుత్వం ఇటీవల



ప్రకటించిన ర్యాంకుల్లో గ్రేటర్ వరంగల్ కు 33,833 మంది నగర వాసులు బల్దియా అందిస్తున్న సేవల పై సానుకూలంగా స్పందించి అభిప్రాయాలు తెలియజేసిన నేపథ్యం లో ఈ విభాగం లో 4వ ర్యాంకు లో కొనసాగుతుంది. బల్దియా కంటే ముందు వరుసలో ఆంధ్ర ప్రదేశ్ నుండి విజయవాడ విశాఖ పట్నం తో పాటు మహారాష్ట్ర నుండి పింప్రి చించ్వాడ్ తొలి మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

**నగర ప్రజలు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి : బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి 4 వ స్థానం దక్కడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేస్తూ మార్చి మొదటి వారం వరకు ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చునని ఇందులో పెద్ద సంఖ్యలో నగర వాసులు పాల్గొని ఈ విభాగం లో మొదటి స్థానం దక్కేలా అభిప్రాయాలుఅందజేయాలని తద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్–2024 లో ఉత్తమ ర్యాంకు సాధనకు ఫీడ్ బ్యాక్ దోహదం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

## నేటితరం యువత సెల్ ఫోన్ లకు బానిసలు కావద్దు

### ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

(సాక్ష్యం న్యూస్) ఫిబ్రవరి 26 తొర్రూరు ప్రతినిధి
స్థానిక బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సిస్టర్ జెన్నీఫర్ ఆధ్వర్యంలో బుధవారం నాడు సెల్ ఫోన్ వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మరియు నేటి యువత సెల్ ఫోన్ ను అవసరం మేరకు వినియోగించాలని, అతిగా వినియోగిస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురిఅవుతారని విద్యార్థులకు సూచించారు. సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ఉ పయోగాలకంటే అధిక మొత్తంలో నష్టాలు సంభవిస్తాయని అన్నారు. అధికంగా మొబైల్ ఫోన్ ను వాడడం వల్ల బ్రెయిన్ ట్యూమర్, క్యాన్సర్, స్కిన్ ఎలర్జీ మెడ నొప్పి సమస్యలు, వినికిడి సమస్యలు, కంటిచూపు మందగిస్తుందని అన్నారు. ట్విట్టర్,ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ వంటి యాపులలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం వల్ల లేనిపోని సమస్యలకు దగ్గర అవుతారని, అలాగే ఆన్లైన్ గేమ్స్ అయిన పబ్జి వంటి గేమ్స్ ఆడడం మరియు ప్రమాదకర ప్రదేశాలలో రీల్స్ చేయడంవల్ల కొన్నిసార్లు ప్రాణాలను కోల్పోయి తల్లిదండ్రులకు తీరని నష్టాన్ని తెచ్చిపెడుతున్నారని అన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో యువత 65% ఉన్నదని కావున నేటి యువత సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా, చదువుల్లో రాణించి దేశ పునర్నిర్మాణంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సంజిత, సంస్థ ప్రతినిధులు పద్మావతి, భాగ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మరిపెడ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 సాక్ష్యం న్యూస్
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా మరిపెడ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో నూతన దేవాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దారం నాగరాజు అనంతరం దారం నాగరాజు రజిత దంపతులు కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పాకాల రఘురామ శర్మ వారి అర్చక బృందం, శివ పార్వతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూశివరాత్రి పర్వదినం రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ, చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని దయ ఉండాలని అన్నారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదాన్ని అందించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో మరిపెడ గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.



## యాగంటిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### ఆలయంలో మంత్రి దంపతుల ప్రత్యేక పూజలు

నంద్యాల,ఫిబ్రవరి26(సాక్ష్యం): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మ వార్లను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. ఇందిరమ్మ దంపతులు దర్శించుకున్నారు.. యాగంటి ఆలయ క్షేత్రానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు, ఆలయ సంప్రదాయబద్ధంగా తలపాగా ధరించిన మంత్రి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో తలపై ఉంచుకొని ఉమా మహేశ్వర స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు.. ఏకశిలపై కొలువున్న ఉమామహేశ్వరులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు విశేష అభిషేక ప్రత్యేక పూజలను నిర్వహించారు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, ఉదయం 5 గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన, సహస్రనామావళి, వంటి విశేష పూజలను, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు, , యాగంటిలో స్వామి అమ్మ వారిని దర్శించు కునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున తరలి వచ్చిన భక్తులు క్యూలైన్ల లో నిలిచి ఉన్నారు, స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు రెండు గంటల సమయం పడుతున్నట్లు భక్తులు వెల్లడించారు. మరోవైపు.. ఉమామహేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. స్వామి అమ్మ వారి సన్నిధిలో తాను రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదన్నారు.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు తామిచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా ఉమామహేశ్వరులు అనుగ్రహించాలని కోరుకున్నట్లు వెల్లడించారు, మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శంభాజీ చరిత్ర సినిమాగా రావడం హర్షణీయం

### విజయవాడలో చిత్రాన్ని వీక్షించిన మంత్రి సత్యాకుమార్

విజయవాడ,ఫిబ్రవరి26(సాక్ష్యం): హిందూ సామ్రాజ్య స్థాపనకు కృషి చేసిన శంభాజీ మహారాజ్ సినిమాను విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడున్నరేళ్ళ తరువాత సినిమా చూశానని.. ఒక వీరుడి సినిమా చూశాననే ఆనందం ఉందన్నారు. ఒక వీరుడి ముగింపు అలా జరిగినందుకు వేదన ఉంది.. ఛత్రపతి శివాజీ, శంభాజీ మహారాజ్‌లను మొదటి స్వాతంత్య్ర యోధులుగా చెప్పాలని పేర్కొన్నారు. అలాంటి వారి చరిత్ర సినిమాగా తీసినందుకు దర్శక నిర్మాతలను అభినందిస్తున్నానని తెలిపారు. సమకాలీన చరిత్రకారుల పైన సినిమా తీయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. వ్యాపారం కోసం స్మగ్లర్లను హీరోలుగా చూపించే విధానం సరికాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. హీరోలు గంజా డ్రగ్స్ తీసుకునే సినిమాలు, వ్యాపారం కోసం హీరోలను స్మగ్లర్లుగా చూపించే సినిమాలు యువతను తప్పు దారిలోకి నడిపిస్తాయని మంత్రి అన్నారు. వీరసావర్కర్ వర్ధంతి సందర్భంగా మరొక వీరుని సినిమా చూశానని.. సూరత్ నుంచి తంజావూరు వరకూ శంభాజీ హిందూ సామ్రాజ్యం నెలకొల్పాడని పేర్కొన్నారు. మన దేశానికి వలస పాలకులను గొప్ప హీరోలుగా చరిత్రకారులు సృష్టించారన్నారు. దేశంలో 60 ఏళ్ళకు పైగా పరిపాలన చేసిన పార్టీ మొఘలులు, తలిదండ్రులను చంపిన వారిని చరిత్తకారులుగా చూపించిందన్నారు. శంభాజీ, శివాజీ లాంటి వారి చరిత్ర అందరూ చదువుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే వారి కోసం సర్వే

### ఉపాధి అవకాశాలు పెంచేలా వివరాల సేకరణ

అమరావతి,ఫిబ్రవరి26(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ప్రతి రంగంలోనూ కొత్తఆలోచలనతో ముందుకెళ్తోంది. 'స్వర్ణాంధ్ర విజన్- 2047, బ్రాండ్ ఏపీ' లక్ష్యంగా దూసుకెళ్తోంది. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అందిస్తోంది. ప్రతి ఒక్కరికీ ఏదో ఓ మంచి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి అడుగులు వేస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు అర్హులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు తాజాగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇంట్లో ఖాళీగా ఉండకుండా మహిళలకు పని కల్పించే లక్ష్యంతో వర్క్ ఫ్రమ్ హోమ్ కల్చర్ మరింత విస్తరించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సంబంధించి తాజాగా సర్వే చేపట్టింది. ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్నవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సేకరిస్తున్నారు. టెక్నికల్ స్కిల్స్, విద్యార్హతలు సహా ప్రస్తుతం చేస్తున్న పనికి సంబంధించిన వివరాలనూ తెలుసుకుంటున్నారు. అలాగే వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలపై ఆసక్తి ఉందా, లేదా? అనే అంశాలనూ ఆరా తీస్తున్నారు. ఇప్పటికే వివిధ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉన్నవారి వివరాలు సైతం సేకరిస్తున్నారు. వారికి ఉన్న ఇబ్బందులు ఏంటి?, వర్క్ ఫ్రమ్ హోమ్‌లో వచ్చే సమస్యలు ఏంటి? అనే అంశాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు సైతం ఏపీ సర్కార్ సిద్ధం అవుతోంది. ఒకే ప్రాంతంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న 20 నుంచి 25 మందికి కలిపి సెంటర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ప్రైవేటు భవనాలు అందుబాటులో ఉన్నాయా, లేదా? అనే అంశాన్నీ పరిశీలిస్తోంది. కాగా, మార్చి 10 వరకూ సర్వే చేసి అనంతరం డేటాను ప్రభుత్వానికి పంపనున్నారు ఉద్యోగులు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత రాష్ట్ర యువతకు మరిన్ని వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు సర్కార్ కృషి చేయనుంది. సర్వే అనంతరం ప్రముఖ కంపెనీలతో సమావేశమై వర్క్ ఫ్రమ్ హోమ్ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రచించనుంది. ఈ మేరకు బ్రాండ్ బ్యాండ్ కనెక్టివిటీ, స్పీడ్ ఇంటర్నెట్, తగిన వసతి కల్పనపైనా దృష్టి సారిస్తోంది. సర్వే తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ మంది ఆసక్తి చూపితే ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

## శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్త జనం

### వేకువజాము నుంచే స్వామి దర్శనం
### వైవిధ్యమైన పూలతో మంటపాల అలంకరణ

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి26(సాక్ష్యం): దక్షిణ కైలాసంగా.. వాయులింగ క్షేత్రంగా పూజలు అందుకుంటున్న శ్రీకాళహస్తిలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభంగా సాగాయి.



తెల్లవారుజామున 2.30గంటల నుంచే భక్తులు కాళ హస్తీశ్వరుని దర్శనం కోసం బారులు తీరారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని స్వామి వారికి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. అభిషేక ప్రియుడైన మహా దేవుణ్ని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపాలను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా పండ్లు..పూలను తీసుకొచ్చి అలంకరింపజేశారు. విద్యుద్దీప కాంతులతో ఆలయ పరిసరాలన్నీ మిరుమిట్లు గొల్పుతున్నాయి. శివరాత్రి పర్వదినాన స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ..రథోత్సవం, కల్యాణోత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు.

# ఎపిలో శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

**నదీ,సముద్ర స్నానాలతో తరించిన భక్తజనం**

**పంచారామ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు**

**ప్రధాన శైవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు**

అమరావతి,ఫిబ్రవరి26(సాక్ష్యం): శివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పంచాయారమ క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నదీస్నానాలు, సముద్ర స్నానాలు చేసి శైవాలయాల్లో పూజలు నిర్వహించారు. అమరావతి, ద్రాక్షారామం, పాలకొల్లు, విజయవాడ, శ్రీశైలం, మహానంది, కాళహస్తి తదితర పుణ్యక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.విజయవాడ కృష్ణానదిలోని పున్నమిఘాట్, కృష్ణవేణి,





పవిత్ర సంగమంలో భక్తులు పుణ్యస్నానాలతో మొక్కులను చెల్లించుకుంటున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయనాకి భక్తులు పోటెత్తారు. శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. తెల్లవారుజామునుంచే శివుడికి భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి..స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గయ్యపేట మండలం ముత్యాలకు భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచి కృష్ణానదిలో భక్తులు స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. తోట్లవల్లూరు మండలం ఐలూరు రామేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శైవలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. త్రిపురాంతకం, భైరవకొన, జమ్ములపాలెం, సోపిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రిని పుస్కరించుకుని పట్టిసీమ కేత్రానికి భక్తులు తరలివచ్చారు. అటు పాలకొల్లు క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. మరోవైపు పట్టిసీమ పట్టిసాచలక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు చేసి స్వామిని దర్శించుకున్నారు. వీరభద్రేశ్వర స్వామికి వంశపారంపర్య ధర్మకర్తలు తొలిపూజ నిర్వహించారు. సామర్లకోట కుమారరామ భీమేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ద్వారకాతిరుమల శేషాచల కొండపై శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో శివాలయం మారుమోగుతోంది. స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతి కపిలతీర్థంలో శివరాత్రి సందర్భంగా భక్తులు పోటెత్తారు. కపిలతీర్థం జలపాతం దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆపై మహిళలు పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాజమండ్రి పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్‌లో భక్తులు పోటెత్తారు. ఏలేశ్వరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఏలేరు నది తీరంలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని పంచారామ క్షేత్రం సోమారామంకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# శ్రీకాళహస్తికి పోటెత్తిన భక్తులు

### స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం
### హాజరైన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

తిరుపతి,ఫిబ్రవరి26(సాక్ష్యం): శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద



సంఖ్యలో భక్తులు పోటెత్తారు. క్యూలైన్లలో భారీగా భక్తులు బార్లు తీరారు. .బుధవారం తెల్లవారుజాము ఒంటిగంట నుంచే ఆలయ అధికారులు భక్తులకు దర్శనాన్ని కల్పిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. మహా లఘు దర్శనానికి మాత్రమే పరిమితం చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తొలుత దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో బాపిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామివారి దర్శనార్థం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. భక్తుల మనోభావాలను కాపాడటానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రాత్రి ఒంటిగంటకు మహా లింగోద్భవం జరుగుతుంది. సామాన్య దర్శనంతో పాటు రూ. 200, 500 రూపాయల ప్రత్యేక దర్శనాలను అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కోసం రెండు గంటల సమయం పడుతోంది. మహాశివరాత్రి నేపథ్యంలో 13 రోజులపాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల కారణంగా శ్రీకాళహస్తి విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. శ్రీకాళహస్తి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడా విమర్శలకు తావు లేకుండా శ్రీకాళహస్తి ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానులేనని, సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని కొత్త మార్పులు చేశామన్నారు. గతంలో మాదిరి రాజకీయ స్వార్థంతో కాకుండా భక్తులందరికీ ఒకే రకమైన దర్శన భాగ్యం కల్పిస్తున్నా మన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి పద్ధతినే శ్రీకాళహస్తి ఆలయంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ఎమ్మెల్యే లాగా ఆలయంలో తిష్ట వేసుకొని అయిన వారికి దగ్గరుండి దర్శనాన్ని కల్పించే పద్ధతికి తాను స్వస్తి పలకడమే మార్పుకు కారణమని చెప్పారు. ఈ ఏడాది ఆలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి దర్శనాలపై భక్తులందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. శివనామస్మరణతో మారుమోగిపోతోంది. భక్తులు బుధవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు.

## రెండోరోజూ ముగిసిన వంశీ విచారణ

### మైనింగ్ తవ్వకాలప తెలియదని సమాధానం
### సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులపై ఆరా

విజయవాడ,ఫిబ్రవరి26(సాక్ష్యం): మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రెండో రోజు విచారణ ముగిసింది. పోలీసులువంశీని 20 ప్రశ్నలు పైగా సంధించారు. నిన్నటి లాగే పోలీసులు అడిగిన కొన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదు అంటూ వంశీ సమాధానం చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో మైనింగ్ అక్రమా తవ్వకాలు జరిపారా అని వంశీని పోలీసులు ప్రశ్నించినట్టు సమాచారం. మైనింగ్‌కి తనకు ఎలాంటి సంబంధం లేదని.. కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సమాధానం ఇచ్చినట్టు సమాచారం. మంగళవారం పోలీసులు అడిగిన ప్రశ్నలకు వంశీ సరైన సమాధానం చెప్పలేదు. దీంతో.. ఈ రోజు టెక్నికల్ ఎవిడెన్సులు చూపించి అధికారులుప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టే ప్రయత్నం చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపులు వెనుక ఎవరెవరూ ఉన్నారు అనే కోణంలో పోలీసులు ప్రశ్నలు సంధించారు. సత్యవర్ధన్‌ను హైదరాబాద్ నుంచి విశాఖకు తీసుకుని వెళ్ళినప్పుడు ఎవరెవరు ఉన్నారని పోలీసులు ప్రశ్నించారు. అనంతరం.. వైద్య పరీక్షలు నిమిత్తం కృష్ణలంక పోలీసు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు తరలించారు. వల్లభనేని వంశీని కిడ్నాప్, బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన విషయం విదితమే.. కాగా, వల్లభనేని వంశీ రిమాండ్‌ను మార్చి 11వ తేదీ వరకు పొడిగించింది కోర్టు.. వంశీ సహా నిందితుల రిమాండ్ పొడిగించారు. ఈ క్రమంలో.. వంశీతో పాటు మరో ఇద్దరిని పోలీసులు మూడు రోజులు కస్టడీలోకి తీసుకున్నారు. అతనిపై మరో రెండు కేసులు నమోదు చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో రైతులకు ప్రభుత్వం అందించిన పరిహారం అందించకుండా 128 మంది రైతులను మోసం చేయడంపై కేసు నమోదు చేశారు. అలాగే తెలప్రోలుకు చెందిన శ్రీధర్ రెడ్డి వివాదం సెట్టిల్మెంట్‌లో పొలం రిజిస్ట్రేషన్ చేయిస్తానంటు భూమిని కబ్జా చేసినందుకు వంశీ ఆయన అనుచరులుపై మరో కేసు నమోదు అయింది. సీట్ ఏర్పాటు తరువాత నిన్న ఒక్క రోజే గన్నవరం నియోజకవర్గంలో వంశీ ఆయన అనుచరులుపై మొత్తం మూడు కేసులు నమోదు నమోదయ్యాయి. వంశీపై నమోదైన కేసుల అన్ని సీట్‌కు ఇవ్వాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మరోవైపు వంశీ మూడు రోజుల కస్టడీని రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మంగళవారం మెమో దాఖలైంది. నిందితుల తరఫు న్యాయవాది తానికొండ చిరంజీవి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ఆ మెమో దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితులను విచారించే ప్రదేశం ముందుగా వారి తరఫున న్యాయవాదులకు తెలియజేయాలని, విచారణ సమయంలో మూడు నుంచి నాలుగుసార్లు నిందితులతో న్యాయవాదులు మాట్లాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ విషయాలను దర్యాప్తు అధికారులు తమకు తెలియజేయలేదని, అందువల్ల పోలీసు కస్టడీని రద్దు చేయాలని కోరారు. కాగా పోలీసుల విచారణ సమయంలో ఆహారం ముట్టుకోవడానికి వంశీ ఇష్టపడలేదని తెలిసింది. వంశీని విచారిస్తున్న ఏసీపీ దామోదర్ మధ్యాహ్న సమయంలో భోజనం చేయమని అడిగారు. తాను భోజనం చేయనని వంశీ సమాధానం ఇచ్చారు. తాగడానికి నీళ్లు మాత్రం ఇవ్వమని కోరారు. మిగిలిన ఇద్దరు నిందితులు భోజనాలు చేశారు.

# విపక్ష హోదా ఇవ్వాలంటేనే వణుకు

### ఎక్కడ నిలదీస్తామో అన్న భయం.. అందుకే కారణాలు వెతుకుతున్నారు
### వైకాపా ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి26(సాక్ష్యం): ప్రజాస్వామ్య స్ఫూర్తికి తూట్లు పొడుతూ అసెంబ్లీలో అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపునే ఇవ్వకుండా, ప్రశ్నించే గొంతు వినిపించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మండిపడ్డారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అంటే ఏదో రాజకీయపరమైన హోదాగా కూటమి పార్టీలు విషప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు అనేది ఒక బాధ్యత, దీనివల్ల అసెంబ్లీలో ఎక్కువ సమయం ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ఉండే అవకాశం వైఎస్సార్‌సీపీకి దక్కుతుందన్నారు. దీనిని కూడా వక్రీకరించడం దుర్మార్గమన్నారు. ఏపీ అసెంబ్లీలో నాలుగు పార్టీలు ఉంటే, దానిలో మూడు పార్టీలు ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నాయి. మిగిలిన వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాల్సి ఉంది. పార్లమెంట్ చట్టం 1977 ప్రకారం సభలో సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రధాన ప్రతిపక్షంను గుర్తించాలి. కూటమి ప్రభుత్వం దీనిని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును వైఎస్సార్‌సీపీ కోరుతుంటే దీనిని రాజకీయం చేయడం దుర్మార్గం. దీనిపై కూటమి పార్టీలు చేస్తున్న ఈ విమర్శలను చూసి ప్రజాస్వామికవాదులే ఆశ్చర్యపోతున్నారని అన్నారు. ÷రిమ్మిది నెలల కూటమి పాలనపై ఇప్పటికే ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ప్రారంభమైంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎక్కడా నెరవేర్చడం లేదు. మరోవైపు గ్రూప్-2 నిరుద్యోగులు, మిర్చి రైతులు, విద్యుత్ చార్జీల భారాన్ని మోయలేని ప్రజలు బాహాటంగానే ప్రభుత్వం మీద తమ నిరసనను తెలియచేస్తున్నారు. వీటన్నింటినీ ప్రజల పక్షాన ఎక్కడ వైఎస్సార్‌సీపీ అసెంబ్లీలో



ప్రభుత్వాన్ని ఎండగడుతుందోనే భయంతోనే కూటమి ప్రభుత్వం ఉంది. న్యాయంగా వైఎస్సార్‌సీపీకి దక్కాల్సిన ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును దూరం చేస్తూ, ప్రజా సమస్యలపై ఎక్కడ వైఎస్సార్‌సీపీ తమను ప్రశ్నిస్తుందోనని కంగారుపడుతోంది. ప్రతిపక్షంగా అడిగే ప్రశ్నలకు అసెంబ్లీలో సమాధానం చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో కూటమి ప్రభుత్వం ఉంది. తమ పాలనా వైఫల్యాలను ప్రజాగొంతుకగా వైఎస్సార్‌సీపీ సభలో వినిపిస్తే తట్టుకోలేమనే ఉద్దేశంతోనే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపును నిరాకరిస్తున్నారన్నారు. శాసనమండలిలో ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ అనేక ప్రజా సమస్యలపై మాట్లాడుతోంది. ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు ఉండటం వల్ల వైఎస్సార్‌సీపీ సభ్యులకు ఎక్కువ సమయం లభిస్తోంది. తాజాగా వైస్ చాన్సలర్ల బలవంతపు రాజీనామాలపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో సమాధానం చెప్పలేక కూటమి ప్రభుత్వం కంగారు పడింది. గవర్నర్ ప్రసంగంలో మాట్లాడించిన మాటలు, చెప్పించిన అబద్దాలపై నిలదీయడంతో అధికారపక్షం నీళ్ళు నమిలింది. తమ తప్పులను ఒప్పుకోవాల్సిన పరిస్థితిలో పడింది.ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి ఎంత బాధ్యత ఉంటుందో, ప్రధాన ప్రతిపక్షంకు అంతకంటే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెలుగుదేశానికి ప్రతిపక్షంగా చట్టసభల్లో మాట్లాడేందుకు ఎంతో సమయం లభించింది. సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా చర్చలు జరిగితే వాటిని అర్థమవంతమైనవని అంటారా? ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించే వాటికి ధీటుగా సమాధానం చెప్పగలిగితేనే కూటమి ప్రభుత్వ పాలనా సామర్థ్యం ప్రజలకు తెలుస్తుందన్నారు.. ఇటువంటి సంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తూ, అసలు ప్రధాన ప్రతిపక్ష గుర్తింపే లేకుండా, ప్రశ్నించేవారే లేకుండా ఏకపక్షంగా పాలనను సాగించాలని అనుకోవడం నిరంకుశత్వం అవుతుంది. సంఖ్యాబలం రీత్యా మాకే ప్రధాన ప్రతిపక్ష గుర్తింపు వస్తుందంటే, జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు.

## 1,2 తేదీల్లో అనంత శ్రీగంగమ్మ జాతర

### ఏర్పాట్లై అధికారులతో మంత్రి సమీక్ష

మదనపల్లె,ఫిబ్రవరి26(సాక్ష్యం): అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలంలో అనంతపురం గంగమ్మ తల్లిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా.. మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. కాగా.. మార్చి 1, 2 తేదీలలో అనంతపురం శ్రీ గంగమ్మ జాతర జరగనుంది. జాతర సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత జిల్లా స్థాయి అధికారులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. గంగమ్మ జాతర నిర్వహణ పై ఎన్టీవీ, భక్తి టీవీతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మార్చి 1, 2 తేదీలలో జరిగే అనంతపురం గంగమ్మ జాతరను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. భక్తులను దృష్టిలో ఉంచుకొని అందరికీ అమ్మవారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి ప్రసాదాలను అందజేస్తామని చెప్పారు. జాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపడతాం.. గంగమ్మ జాతర విజయవంతం కోసం అధికారులు సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

## ఆధారలతో మాట్లాడినా అడ్డుకున్నారు

అమరావతి,ఫిబ్రవరి26(సాక్ష్యం): తాను అన్ని ఆధారాలతో మాట్లాడుతుంటే బెదిరిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు.. శాసనమండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తుంటే అధికార పార్టీ సభ్యులు తట్టుకోలేకపోతున్నారన్న ఆయన.. ఆధారాలతో సహా మాట్లాడుతుంటే.. బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విద్యారంగ సమస్యలను ప్రస్తావించాను.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 17 మంది వైస్ ఛాన్సలర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వైస్ ఛాన్సలర్ల ఛాంబర్ ల లోకి వెళ్లి మరీ బెదిరించారని ఆరోపించారు.. ఇద్దరితో మాత్రం రాజీనామా చేయించలేదు.. వీరిలో ఒకరు వారి సామాజిక వర్గానికి చెందినవారు.. మరొకరు మంత్రి అచ్చెన్నాయుడు మిత్రుడికి సంబంధించినవారిని తెలిపారు.. గతంలో ఎప్పుడు ఇలా జరగ లేదన్నారు. బెదిరించి రాజీనామా చేయించారని నేను ఆరోపించారు.. బెదిరించినట్లు ఆధారాలు ఇస్తే జుడిషియల్ విచారణ వేస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ కోరారు.. ఆధారాలు ఇస్తామంటే పట్టించుకోలేదని విమర్శించారు చంద్రశేఖర్‌రెడ్డి.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే రాజీనామా చేసామని కొందరు వైస్ ఛాన్సలర్లు లేఖలో పేర్కొన్నారని గుర్తుచేశారు.. అన్ని ఆధారాలూ మంత్రి లోకేష్ కు ఇస్తాం.. వాటిని చూసైనా న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి.. కాగా, శాసన మండలి వేదికగా.. మంగళవారం రోజు వీసీ రాజీనామాలపై వైసీపీ, కూటమి ప్రభుత్వం.. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ మంత్రి చర్చ హాట్ హాట్ గా సాగిన విషయం విదితమే..

సాక్ష్యం SPORTS
హైదరాబాద్
గురువారం, 27 ఫిబ్రవరి 2025


# ఇంగ్లాండ్‌పై అఫ్ఘానిస్థాన్ సంచలన విజయం

## 8పరుగుల తేడాతో సూపెర్ విక్టరీ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో చివరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్ 8 రన్స్ తేడాతో విజయం సాధించింది. 326 పరుగుల లక్ష్యఛేదనలో 317 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌటైంది



వరుసగా రెండో మ్యాచ్‌లో ఓటమితో సెమీస్ రేసు నుంచి ఇంగ్లీష్ జట్టు నిష్క్రమించింది. అంతకుముందు నిర్ణీత 50 ఓవర్లలో అఫ్ఘానిస్థాన్ 7 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది. ఇంగ్లాండ్‌కు 326 పరుగులు టార్గెట్‌ను నిర్దేశించింది. ఓపెనర్‌గా వచ్చిన ఇబ్రహీం జద్రాన్ (177) అద్భుతంగా ఆడి భారీ సెంచరీ చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. చివర్లో మహమ్మద్ నబీ కేవలం 24 బంతుల్లోనే 40 పరుగులతో రాణించాడు. ఆరో వికెట్‌కు వీరు కేవలం 50 బంతుల్లోనే 111 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు పడగొట్టాడు. లివింగ్ స్టరన్ రెండు వికెట్లు పడగొట్టగా– జామా ఓవర్‌టన్, అదిల్ రషీద్ చెరో వికెట్ తీశారు. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ అద్దిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. ఇంగ్లండ్ బౌలర్లను చీల్చి చెండాడుతూ రికార్డు సెంచరీ సాధించాడు. 177 పరుగులతో నాటౌట్ గా నిలిచి తమ జట్టుకు భారీ స్కోరును అందించాడు. ఇక ఆఖర్లో మహ్మద్ నబీ (24 బంతుల్లో 40) కూడా చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో అఫ్గనిస్తాన్ 7 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది. కాగా భారీ సెంచరీతో ఇబ్రహీం జద్రాన్ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. ఛాంపియన్స ట్రోఫీ టోర్నీ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు ఈ రికార్డు 165 పరుగులతో ఇంగ్లండ్‌కి చెందిన బెన్ డకెట్ పేరిట ఉండేది. ఇటీవల ఆస్ట్రేలియా మీద డకెట్ ఈ స్కోరు సాధించిన విషయం తెలిసిందే. అయితే కొన్ని రోజులకే ఆ రికార్డు తుడిచి పెట్టేశాడు జద్రాన్. ఈ మ్యాచ్ లో అఫ్ఘానిస్థాన్ ఆరంభం గొప్పగా దక్కలేదు. 5 ఓవర్లకే 2 వికెట్లు కోల్పోయి 15 పరుగులు చేసింది. ఒకే ఓవర్ లో ఆర్చర్ రెండు వికెట్లు తీసి దెబ్బకొట్టాడు. ఆ తర్వాత మూడో వికెట్ కూడా అతడే తీశాడు. దీంతో అఫ్గాన్ తొలి 9 ఓవర్లకే 37/3 కష్టాల్లోకి వెళ్లిపోయింది. కానీ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ మాత్రం చాలా జాగ్రత్తగా ఆడాడు. సమయోచితంగా ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. అతడికి హష్మాతుల్లా షాహిది మంచి సహకారం అందించాడు. దీంతో నాలుగో వికెట్ కు 50 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. అనంతరం శతక భాగస్వామ్యం కూడా నెలకొల్పారు.

## భవిష్యత్తులో మంచి ప్రదర్శనలు ఇవ్వాలనేదే నా ఉద్దేశ్యం

### భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా

భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన అద్భుతమైన ప్రదర్శనకు గాను ఐసీసీ గౌరవాలను అందుకున్నాడు. 2024లో అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బుమ్రా, "సర్ గార్ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ"తో పాటు ఐసీసీ పురుషుల క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, ఐసీసీ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను అందుకున్నాడు. అంతేకాక, అతను ఐసీసీ టెస్ట్, టీ20%×% టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో చోటు సంపాదించాడు. పాకిస్థాన్‌తో భారత్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌కు ముందు, బుమ్రా దుబాయ్‌లో తన అవార్డులను స్వీకరించాడు. ఈ సందర్భంగా తన చిన్ననాటి హీరోలు గెలుచుకున్న ఈ అవార్డు తనకూ దక్కడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. "చిన్నప్పుడు ఈ ట్రోఫీని చాలా మంది దిగ్గజ ఆటగాళ్లు గెలుచుకున్నారు. ఇప్పుడు నేనూ అదే గౌరవాన్ని పొందడం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని బుమ్రా వ్యాఖ్యానించాడు. 2024లో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడు. టెస్టుల్లో 71 వికెట్లు తీసి అగ్రస్థానంలో నిలిచాడు. వెస్టిండీస్, %ఖూూ%లో జరిగిన పురుషుల %ు%20 ప్రపంచకప్‌లో కూడా అతని ప్రభావం స్పష్టంగా కనిపించింది. తన అసాధారణ బౌలింగ్‌తో భారత్‌ను 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ గెలుచుకునేలా చేశాడు. టెస్టుల్లో 14.92 సగటుతో వికెట్లు తీసిన బుమ్రా, బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ టూర్‌లలో తన దూకుడు చూపించాడు. %ు%20 ప్రపంచకప్‌లో 4.17 ఎకానమీతో 15 వికెట్లు తీసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. "మేము గెలిచిన %ు%20 ప్రపంచకప్ ఎప్పటికీ ప్రత్యేకమే. 2024లో మా టీమ్‌కు అనేక అనుభవాలు ఎదురయ్యాయి. టెస్టులు ఎక్కువగా ఆడాం, కొత్త పరిస్థితులను ఎదుర్కొన్నాం. ఈ ప్రయాణం నాకు చాలా నేర్పింది. భవిష్యత్తులో కూడా మంచి ప్రదర్శనలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను" అని బుమ్రా చెప్పాడు. ఈ ఏడాది ప్రారంభంలో వెన్నునొప్పి కారణంగా బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే, మహ్మద్ షమీ గాయంతో దూరంగా ఉన్న సమయంలో బుమ్రా భారత్ బౌలింగ్ యూనిట్‌ను ముందుండి నడిపించాడు. షమీ తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత, అతని కమ్‌బ్యాక్‌పై బుమ్రా సంతోషం వ్యక్తం చేశాడు. "అతను చాలా కాలం గాయంతో బాధపడ్డాడు. కానీ ఇప్పుడు తిరిగి వచ్చి మళ్లీ తన బౌలింగ్ నైపుణ్యాన్ని చూపిస్తున్నాడు. అతను జట్టుకు మరింత సహాయపడతాడని ఆశిస్తున్నాను" అని బుమ్రా అభిప్రాయపడ్డాడు. భారత బౌలింగ్ యూనిట్ అద్భుతంగా రాణిస్తోండగా, బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో తన జట్టుకు మరింత విజయాలు అందించాలని కోరుకుంటున్నాడు. అతని ప్రదర్శన భారత్ విజయంలో కీలకంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




## పాకిస్థాన్ టీమ్‌పై మాజీ క్రికెటర్ సెటైర్లు

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు పేలవ ఫామ్ తో సెమీస్ చేరకుండానే ఇంటిముఖం పట్టింది. ఆతిథ్య జట్టే ఇలా సెమీస్ కూడా చేరుకోకుండాపోవడం బాధాకరమంటూ పాక్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు సొంత ప్లేయర్స్‌పై మాజీ క్రికెటర్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా పాక్ ఆటతీరుపై మాజీ మహిళా కెప్టెన్ సనా మీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటగాళ్ల ఎంపిక సరిగా లేదంటూ సెటైర్లు వేశారు. "ప్రస్తుతం 15 మంది



ప్లేయర్లున్న పాకిస్థాన్ టీమ్‌కు ఎంఎస్ ధోనీ లేకుంటే యూనిస్ ఖాన్ లాంటి స్టార్లను కెప్టెన్‌గా అపాయింట్ చేసినా ఆ జట్టుతో వారు ఏమీ చేయలేరు. నేను మ్యాచ్ చూస్తుండగానే నా ఫ్రెండ్ నుంచి ఓ మెసేజ్ వచ్చింది. టీమ్‌ఇండియా స్కోర్ 100/2. ఇక మ్యాచ్ చేజారినట్టే అని అందులో రాసుంది. అయితే తుది స్క్వాడ్ అనౌన్స్ చేసినప్పుడే ఈ మ్యాచ్ మన చేజారిపోయిందని నాకు తెలుసని చెప్పా. నియమాలకు అనుకూలంగా ఈ జట్టు ఎంపిక జరగలేదు. 15 మందితో కూడిన టీమ్‌ను ప్రకటించినప్పుడే టోర్నీలో సగం మ్యాచ్‌లు ఓడినట్టే అని అనుకున్నాను. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాతో జరిగిన రెండు సిరీస్‌లలో ఆడిన కీలక ప్లేయర్లను సెలక్షన్ కమిటీ తొలగించింది" అని సనా మీర్ అన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించడం గత 16 ఏళ్లలో ఇదే తొలిసారి. అంతకుముందు 2009 ఎడిషన్ కు ఆతిథ్యమిచ్చిన సౌతాఫ్రికాకు ఇదే పరిస్థితి ఎదురైంది. 2009 ఛాంపియన్స్ ట్రోఫీలో సఫారీ జట్టు మూడు మ్యాచ్‌ల్లో ఒకదాంట్లో నెగ్గి, మిగిలిన రెండింటిలో ఓడారు. దీంతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించారు. కాగా, లీగ్ దశలో పాకిస్థాన్ తమ మూడో మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ గురువారం జరగనుంది. ఈ మ్యాచ్ ఫలితం సెమీస్‌పై ఎలాంటి ప్రభావం చూపకున్నా పాకిస్థాన్ పరువు కాపాడుకునేందుకైనా నెగ్గాల్సి ఉంది.

## దాయాదుల పోరుతో పైసా వసూల్ అవుతుంది

### హైబ్రీడ్ మోడల్లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ
### మాజీ క్రికెటర్, కామేంటేటర్ ఆకాశ్ చోప్రా

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ హైబ్రీడ్ మోడల్లో జరుగుతుండటంతో భారత్ ఆడే మ్యాచ్ లు దుబాయ్ లో జరుగుతున్నాయి. అయితే ఈ విధానం వల్ల భారత్ కు అడ్వాంటేజీ ఉందన్న విదేశీ ప్లేయర్ల విమర్శలపై



తాజాగా మాజీ క్రికెటర్ కమ్ కామేంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. దుబాయ్ లోని ఒక్క వెన్యూలోనే మొత్తం మ్యాచ్ లు ఆడటం వల్ల ఇండియాకు కచ్చితంగా అడ్వాంటేజీ అని, అయితే అందులో కూడా ఒక ప్రాబ్లం ఉందని పేర్కొన్నాడు. ఇక టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, మిగతా ఏడు జట్లు పాక్ లోని రావాల్సింది, కరాచీ, లాహోర్ లో మ్యాచ్ లు జరుగుతున్నాయి. దీనికి తోడు పాక్, న్యూజిలాండ్, బంగ్లా జట్లు దుబాయ్ లో మ్యాచ్ ఆడతనున్నాయి. ఇన్ని వేదికల్లో ఆడటం వల్ల ఆ జట్లకు కాస్త ఇబ్బందేనని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ, భద్రతా కారణాలతో పాక్ లో పర్యటించక పోవడం వల్ల ఇండియాకు అడ్వాంటేజీ వచ్చిందని తెలిపాడు. ఇండియా దుబాయలో ఆడుతున్నప్పటికీ, హెూమ్ అడ్వాంటేజీ లేదు కదా అని ఆకాశ్ తెలిపాడు. అక్కడి పిచ్ రూపకల్పనలో భారత పాత్ర ఏమీ ఉండబోదని సూచించాడు. దుబాయ్ కూడా పాక్ ఆధీనంలో ఉ ంటుందని, అక్కడి పిచ్, స్టేడియం అన్ని విషయాలు పాక్ కంట్రోల్లోనే ఉంటాయని పేర్కొన్నాడు. ఇక పదే పదే భారత్, పాక్ మ్యాచ్ లను ఒకే గ్రూపులో ఐసీసీ టోర్నీల్లో ఆడించడం వెనకాల మర్మాన్ని తెలిపాడు. ఈ మ్యాచ్ ల వల్ల కనకవర్షం కురుస్తుందని, అందుకే కచ్చితంగా ఈ రెండుజట్ల మధ్య మ్యాచ్ ఉండేలా ఐసీసీ జాగ్రత్తలు తీసుకుంటుందని వ్యాఖ్యానించాడు. ఫుట్ బాల్ లో బ్రెజిల్ వర్సెస్ అర్జెంటీనా పోరుతో దాయాదుల పోరును పోల్చాడు. అంతర్జాతీయ ఫుట్ బాల్ సమాఖ్య (ఫిఫా) ఏర్పాటు చేసే మ్యాచ్ ల్లో కచ్చితంగా బ్రెజిల్, అర్జెంటీనా మ్యాచ్ లు ఉండేలా షెడ్యూల్ రూపొందిస్తుందని, దాని నుంచి స్ఫూర్తి పొంది ఐసీసీ ఇలా చేస్తుండవచ్చు అని ఆకాశ్ తెలిపాడు. టోర్నీ ఆరంభంలోనే దాయాదుల పోరును ఏర్పాటు చేయడం వల్ల కచ్చితంగా పైసా వసూల్ అవుతుందని తెలిపాడు. ఈ మ్యాచ్ కు ఎంత రేట్ పెట్టినా, టికెట్లు కొనుగోలు చేస్తారని, టీవీల్లోనూ విరగబడి చూస్తారని తెలిపాడు. తాజా మెగాటోర్నీలో కూడా బారత్, పాక్ పోరు విజయవంతమైంది. ఈ మ్యాచ్ ను స్టేడియంలో వేలాది మంది చూడగా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షించారు. అయితే టోర్నీలో భారత్ సెమీస్ కు వెళ్లగా, పాక్ ఇంటిముఖం పట్టింది. దీంతో మరోసారి దాయాదుల పోరును అభిమానులు మిస్సవబోతున్నారు. ఇక మెగాటోర్నీలో తదుపరి లీగ్ మ్యాచ్ ను మార్చి 2న న్యూజిలాండ్ తో ఆడనుంది. ఆ తర్వాత మార్చి 4 నుంచి నాకౌట్ మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి.

## టాప్5లోకి దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల

ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తిరిగి టాప్-5కి చేరుకున్నాడు. ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక బాబర్ అజామ్, శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. యంగ్ క్రికెటర్ శ్రేయస్ అయ్యర్ 9వ ర్యాంకులోనే కొనసాగుతుండగా, కేఎల్ రాహుల్ రెండు స్థానాలు మెరుగై 15వ ర్యాంక్‌కు చేరుకున్నారు. మరోవైపు, బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్ స్పిన్నర్ మహీశ్ తీక్షణ టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో రషీద్ ఖాన్, కుల్‌దీప్ యాదవ్ ఉన్నారు. అయితే గాయం నుంచి కోలుకుని ప్రస్తుత జట్టులో రాణిస్తున్న టీమ్‌ఇండియా స్టార్ మహ్మద్ సిరాజ్ మాత్రం రెండు స్థానాలకు దిగజారి 12వ ర్యాంకుకు పడిపోగా, షమి ఒక స్థానం మెరుగై 14వ ర్యాంకులో నిలిచాడు. ఇదిలా ఉండగా, ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఈ సారి ఎటువంటి మార్పులు లేవు. అఫ్గానిస్థాన్ స్టార్ క్రికెటర్ మహ్మద్ నబీ టాప్ పొజిషన్‌లో ఉండగా, రవీంద్ర జడేజా 9వ ర్యాంకులో కొనసాగుతున్నారు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ మైకేల్ బ్రాస్‌వెల్ ఏకంగా 26 స్థానాలు ఎగబాకి 11వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. కొంతకాలంగా తనపై వస్తున్న విమర్శలకు విరాట్ అద్భుత శతకంతో సమాధానమిచ్చాడు. 100 (116 బంతుల్లో) అదరగొట్టాడు. విరాట్‌కు వన్డేల్ల ఇది 52వ సెంచరీ కాగా, ఓవరాల్‌గా 82వ అంతర్జాతీయ శతకం. ఈ లిస్ట్‌లో విరాట్ కంటే ముందు సచిన్ తెందూల్కర్ (100 సెంచరీలు) ఒక్కడే ముందున్నాడు. ఈ మ్యాచ్‌లోనే విరాట్ మరో ఘనత సాధించాడు. ఇప్పుడా స్కోరే తన ర్యాంకింగ్స్ మెరుగుపడేందుకు దోహదపడిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంలో విరాట్ సెంచరీతో కీలక పాత్ర పోషించింది. వన్ డౌన్‌లో క్రీజులోకి వచ్చిన విరాట్ మ్యాచ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 52వ సెంచరీ నమోదు చేశాడు. ఓవరాల్‌గా విరాట్‌కు ఇది 82వ అంతర్జాతీయ శతకం.



## గుజరాత్‌పై ఢిల్లీ అలవోక విజయం

### టేబుల్ టాపర్‌గా నిలిచిన ఢిల్లీ




డబ్ల్యూపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగుతోంది. రెండుసార్లు రన్నరప్ ఢిల్లీ.. తాజాగా టేబుల్ టాపర్ గా నిలిచింది. మంగళవారం బెంగళూరులో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ఆరు వికెట్లతో సునాయాస విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు చేసింది. జట్టులో భారతి ఫుల్ మాలి (29 బంతుల్లో 40 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ధనధాన్ ఇన్నింగ్స్ తో టాప్ స్కోరర్ గా నిలిచింది. బౌలర్లలో శిఖా పాండే, మారిజానే కాప్, అన్నాబెల్ సదర్లాండ్ లకు తలో రెండు వికెట్లు దక్కాయి. ఛేదనను 15.1ఓవర్లలో నాలుగు వికెట్లకు 131 పరుగులు చేసి విజయం సాధించింది. జెస్ జొనసెన్ ఆల్ రౌండ్ షో (32 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు, 1–24)తో అదరగొట్టింది. దీంతో మరో 29 బంతులు ఉ ండగానే అలవోక విజయాన్ని ఢిల్లీ సొంతం చేసుకుంది. దీంతో మూడు విజయాలతో టేబుల్ టాపర్ గా నిలిచింది. జొనసెన్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. బుధవారం జరగబోయే మ్యాచ్ లో యూపీతో ముంబై తలపడనుంది. ముందుగా బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ .. తొందరగానే పీకల్లతో కష్టాల్లో కూరుకుపోయింది. హర్లీన్ డియోల్ (5), కెప్టెన్ యాష్లీ గార్డెనర్ (3), ఫక్షబ్ లిచ్ ఫిల్డ్ , కశ్వీ గౌతమ్ డకౌట్లుగా వెనుదరిగడంతో ఒక దశలో 60–6తో దయనీయమైన స్థితిఓలో నిలిచింది. మధ్యలో డియేంద్ర డాటిన్ (26) కాస్త పోరాడినా, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయింది. ఈ దశలో భారతి, తనుజా కన్వర్ (16) జట్టును ఆదుకున్నారు. ఏడో వికెట్ కు 51 పరుగులు జోడించడంతో గుజరాత్ గౌరవ ప్రదమైన స్కోరును సాధించింది. అలాగే ఎక్స్ట్రాల రూపంలో మరో 21 పరుగులు కూడా రావడం గుజరాత్ కు ప్లస్ పాయింట్ గా మారింది. మిగతా బౌలర్లలో టిటాస్ సాధుకు ఒక వికెట్ దక్కింది. ఛేజింగ్ లో ఢిల్లీకి ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. కెప్టెన్ మెగ్ ల్యానింగ్ (3) విఫలమైంది. ఈ దశలో షెఫాలీ వర్మ (27 బంతుల్లో 44, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) తో కలిసి జొనసెన్ జట్టును ముందుకు నడిపించింది. వీరిద్దరూ గుజరాత్ బౌలర్లను ఓ ఆటాడుకోవడంతో స్కోరు బోర్డు చెకచెకా కదిలింది. వేగంగా ఆడిన షెఫాలీ ఔటవడంతో రెండో వికెట్ కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మధ్యలో మిడిలార్డర్ బ్యాటర్లు జెమీమా రోడ్రిగ్స్ (5), అన్నాబెల్ సదర్లాండ్ (1) త్వరగానే ఔటైనా మారిజాన్ (9 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చింది. ఈక్రమంలో కేవలం 26 బంతుల్లోనే జొనసెన్ ఫిఫ్టీ పూర్తి చేసింది. మిగతా బౌలర్లలో కశ్వీ గౌతంకి రెండు, గార్డెనర్, తనుజాకు ఒక వికెట్ దక్కింది.

## 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్ పోస్టర్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. ఈ రోజు "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి జీవన్ కుమార్ నటించిన ఇంగ్లీష్ రాని ప్రాజెక్ట్ మేనేజర్ 'విజ్ఞాన్ కుమార్' క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. విగ్ పెట్టుకునే విజ్ఞాన్ కుమార్ ఇంగ్లీష్ రాకున్నా ప్రాజెక్ట్ మేనేజర్ గా తన టీమ్ ను ఎలా లీడ్ చేశాడు, ఇలాంటి ప్రాజెక్ట్ మేనేజర్ తో ఇతర ఎంప్లాయిస్ ఎలాంటి పాట్లు పడ్డారు అనేది ఎంటర్ టైనింగ్ గా ఉండబోతోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





## 'ఆదిత్య 369' గ్రాండ్ రీ-రిలీజ్

నటసింహం నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో శ్రీ దేవి మూవీస్ సంస్థ నిర్మించిన తొలి భారతీయ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' నేటి సాంకేతిక తలకి అనుగుణంగా డిజిటలైజ్ చేయబడి ఈ సమ్మర్ లో గ్రాండ్ రీ-రిలీజ్ కి సిద్ధం అవుతోంది. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ నేపథ్యంలో వచ్చిన మొదటి సినిమాగా పేరొందిన ఈ చిత్రం శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణంలో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందింది. శ్రీ కృష్ణదేవరాయలుగా నందమూరి బాలకృష్ణ నటన, సింగీతం దర్శక నైపుణ్యం, ఎస్. పి బాల సుబ్రహ్మణ్యం గాత్రం-సమర్పణ, జంధ్యాల సంభాషణలు, ఇళయరాజా అద్భుత సంగీతం, శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణ విలువలు, ఇతర నటీనటుల ప్రతిభ, అబ్బుర పరిచే సెట్స్, ఫైట్స్, దుస్తులు, నృత్యం ఇలా ప్రతీ ఒక్కరు చరిత్రలో నిలిచిపోయేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్రలు పోషించారు.

చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో సినిమాలు ఉన్నా , కొన్ని ప్రజల హృదయాల్లో, కళాభిమానుల లైబ్రరీలలో ఉండిపోయేవి, వాళ్లు ఎప్పుడూ మాట్లాడుకునేవి ఉంటాయి... ఆ కోవకు చెందిన చిత్రమే 'ఆదిత్య 369'.రీ- రిలీజ్ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... " ఆదిత్య 369 మొదటి సారి విడుదల సమయంలో ఎంత ఉత్సాహంగా, ఆసక్తిగా ఉన్నానో, ఇపుడు రీ - రిలీజ్ కి కూడా అలాగే ఉన్నాను. ఎన్ని సార్లు చూసినా కనువిందు చేసే ఈ ట్రెండ్ సెట్టింగ్ చిత్రాన్ని డిజిటల్ 4K లో ఇంకా అద్భుతంగా తీర్చదిద్దాం. అన్ని వయసుల, వర్గాల ప్రేక్షకులని, నందమూరి అభిమానులను అలరించిన ఈ చిత్రాన్ని మళ్ళీ మీ ముందుకు తీసుకు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఎన్నో మంచి చిత్రాలు తెరకెక్కించిన నాకు, మా నిర్మాణ సంస్థకి ఒక గొప్ప గుర్తింపు, అద్భుతమైన పునాది 'ఆదిత్య 369' తోనే. ఈ సమ్మర్ లో గ్రాండ్ గా రీ-రిలీజ్ చేయడానికి పూర్తి సన్నాహాలు చేస్తున్నాం." అన్నారు.

## మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న హోల్‌సమ్ మ్యాజికల్ ఎంటర్‌టైనర్

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " న్యూ ఏజ్ స్టోరీతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని పంచుతుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే స్కూటర్ కమ్ ఆటో ఎన్నో మ్యాజికల్ పవర్స్‌ను కలిగి ఉంటుంది. అందరూ ఆ వెహికల్ ప్రేమలో పడిపోతారు. దానికి ఓ మంచి రహస్యం కూడా ఉంటుంది. సినిమాలో ఎంతో ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా పంచుతుంది. యువతరం నచ్చే అంశాలతో పాటు కుటుంబ ప్రేక్షకులు మెచ్చే భావోద్వేగాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే విశ్వాసం వుంది' అన్నారు.

నిర్మాతలు మాట్లాడుతూ " సుప్రీత్ సి కృష్ణ దర్శకత్వం వహించిన, "టుక్ టుక్" ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందిచేలా ఉంటుంది. అసలు కథలో ఆ స్కూటర్ కమ్ ఆటో పాత్ర ఏంటి అనేది సినిమాలో ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో కొనసాగుతుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుంది. ఈ వేసవికి ప్రేక్షకులకు మంచి వినోదం అందించండానికి మార్చి 21న మా టుక్ టుక్ రెడీ అవుతోంది' అన్నారు.

సంతు ఓంకార్ సంగీతం అందించిన ఈ చిత్రానికి హార్థిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందించారు.





## 'నేనెక్కడున్నా' మంచి థ్రిల్లర్...

– మిమో చక్రవర్తి

'నేనెక్కడున్నా' సినిమాతో ప్రముఖ బాలీవుడ్ నటుడు – సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఎయిర్ టెల్ ఫేం సషా చెత్రి హీరోయిన్. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించిన చిత్రమిది. మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా మిమో చక్రవర్తి తెలుగు మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...

**మిమో చక్రవర్తి గారు... వెల్కమ్ టు టాలీవుడ్!**

థాంక్యూ. ఫైనల్లీ ఫిబ్రవరి 28న 'నేనెక్కడున్నా' విడుదల కావడం సంతోషంగా ఉంది. నా చైల్డ్ హుడ్ అంతా సౌత్ మూవీస్ చూస్తూ గడిపా. ఊటీలో మా నాన్న గారికి (మిథున్ చక్రవర్తి)కి హోటల్ ఉంది. నేను అక్కడ ఉన్నాను. అందువల్ల, తెలుగు – తమిళ సినిమాలు చూస్తూ పెరిగా.

**మీరు తెలుగు సినిమా చేస్తున్నారని తెలిసినప్పుడు మిథున్ చక్రవర్తి గారి రియాక్షన్ ఏమిటి?**

హ్యాపీగా ఫీలయ్యారు. నువ్ 100 పర్సెంట్ ఇవ్వు' అని చెప్పారు. ఆర్టిస్టులకు, హీరో హీరోయిన్లకు భాష అనేది అడ్డు కాదు. కాకూడదు. ఇవాళ నేను తెలుగు సినిమా చేశా. రేపు ఆవకాశం వస్తే తమిళ, మలయాళ, పంజాబీ, భోజ్ పూరి సినిమాలు చేస్తాను. నాకు తెలుగు సినిమాలో అవకాశం రావడం పట్ల నాన్న సంతోషం వ్యక్తం చేశారు. భాష రాదని అసలు ఆలోచించవద్దని చెప్పారు.

**మిథున్ చక్రవర్తి గారు మీకు ఏమైనా సలహాలు ఇచ్చారా?**

ఏ పని చేసినా 100 పర్సెంట్ నిజాయతీగా చేయమని చెప్పారు. నటుడిగా మాత్రమే కాదు, వ్యక్తిగా కూడా నిజాయతీగా ఉండమని చెప్పారు. ఒకవేళ ఏదైనా పని చేయకూడదని అనిపిస్తే చేయవద్దని చెప్పారు.

**జర్నలిజం మీద తక్కువ సినిమాలు వచ్చాయి. ఇందులో మీకు నచ్చిన అంశం ఏమిటి?**

ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా ఇది. కథ విన్నప్పుడు ఇందులో మహిళా సాధికారిత, మహిళా జర్నలిజం గురించి మాత్రమే చెప్పలేదు. ఇదొక సందేశాత్మక సినిమా కాదు. ఇందులో మెసేజ్ ఉంది. ఎట్ ద సేమ్ టైమ్... ఇదొక కంప్లీట్ పాప్ కార్న్ ఎంటర్‌టైనర్. పాటలు, మంచి యాక్షన్ సీక్వెన్సులు, సన్నివేశాలు ఉన్నాయి. మహిళా జర్నలిస్టులు తమ కాళ్ళ మీద ఎందుకు నిలబడలేరు? అనే చక్కటి సందేశాన్ని ఇస్తుంది.

**'నేనెక్కడున్నా' సినిమాలో మీకు అవకాశం ఎలా వచ్చింది?**

నాకంటే ముందు సాషా ఛెత్రి కన్ఫర్మ్ అయ్యింది. నా ఫ్రెండ్ ఒకరు ఆయనకు తెలుసు. సినిమాలో నేను పోషించిన పాత్ర కోసం నటులను చూస్తున్నారని తెలిసి నన్ను రికమండ్ చేశారు. అప్పుడు దర్శకుడు మాధవ్ కోదాడ ముంబై వచ్చి నాకు కథ చెప్పారు. కథ విన్న వెంటనే 'ఎస్' చెప్పాను. మంచి సందేశంతో కూడిన ఫిల్మ్ మాత్రమే కాదు... నాకు తెలుగులో మంచి డెబ్యూ అవుతుందని అనుకున్నాను.

**ఇందులో హీరోగా చేశారు. ఒకవేళ విలన్ రోల్ చేసే అవకాశం వస్తే?**

తప్పకుండా చేస్తాను. విలన్ క్యారెక్టర్స్ కోసం ఎదురు చూస్తున్నాను. విలన్ పాత్రలకు నేను పర్ఫెక్ట్ ఫిట్ అనుకుంటున్నాను. నటుడిగా నన్ను నేను పరిమితం చేసుకోవాలని అనుకోవడం లేదు. మంచి క్యారెక్టర్లు వస్తే కమెడియన్, సపోర్టింగ్ రోల్స్ చేయడానికి కూడా రెడీ.

**దర్శకుడు మాధవ్ కోదాడ గురించి... నిర్మాతల గురించి!**

మాధవ్ కోదాడ ఇంతకు ముందు కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశారు. అయితే, ఇది ఆయన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్. దీని కోసం ఎంతో కష్టపడ్డారు. నాలుగేళ్లు ఈ సినిమా కోసం టైం ఇచ్చారు. సినిమా విడుదల వరకు వచ్చిందంటే కారణం ఆయనే. ఆయనకు కేబీఆర్ నుంచి మంచి సపోర్ట్ వచ్చింది. విక్రమ్ భట్ వంటి గొప్ప దర్శకులతో పని చేశా. వాళ్ళు నటించి చూపించేవారు. మాధవ్ కోదాడ కూడా అంతే! ఆయన సీన్ వివరించిన తర్వాత ఎలా నటించాలనేది ఆర్టిస్టులకు వదిలేస్తారు.

**సినిమా జానర్ ఏమిటి? సాంగ్స్ ఎన్ని ఉన్నాయి?**

థ్రిల్లర్ సినిమా కనుక ఎక్కువ సాంగ్స్ లేవు. నేను ఒక సాంగ్ చేశా. స్టార్టింగ్ టు ఎండింగ్ థ్రిల్ ఇస్తుంది. ఎండింగ్ ట్విస్ట్ జట్కా ఇస్తుంది. ఫస్ట్ టైం నేను కథ విన్నప్పుడు ఆ ట్విస్ట్ ఊహించలేదు. మెసేజ్ కూడా బావుంటుంది.

**తెలుగులో మీ నాన్నగారు నటించిన సినిమాలు చూశారా? ఆయనతో మీరు ఎలా ఉంటారు?**

హిందీ సినిమా 'ఓ మై గాడ్'ను తెలుగులో 'గోపాల గోపాల'గా రీమేక్ చేశారు కదా! ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దేవుడి పాత్ర చేశారు. అందులో నాన్న నటించారు. ఒరిజినల్, రీమేక్... రెండు సినిమాలు చూశా. ప్రజెంట్ ప్రభాస్ గారి 'ఫౌజీ' సినిమాలో నటిస్తున్నారు. ఫాదర్ అండ్ సన్ కంటే స్నేహితులుగా ఉంటాం. బయట జనాలకు ఆయన సూపర్ స్టార్. కానీ, నాకు నాన్న. ప్రాక్టికల్ ఫాదర్ అని చెప్పాలి.

**తెలుగులో మీకు ఇష్టమైన హీరోలు? మీ నెక్స్ట్ సినిమాలు?**

పవన్ కళ్యాణ్, ప్రభాస్, దళపతి విజయ్ అంటే ఇష్టం. రజనీకాంత్ అన్నా ఇష్టమే. మిగతా స్టార్ హీరోలు అందరితో సినిమాలు చేయాలని ఉంది. విక్రమ్ భట్ దర్శకత్వంలో పదమూడేళ్ల క్రితం చేసిన హిట్ ఫిల్మ్ 'హాంటెడ్' సీక్వెల్ చేస్తున్నా. నెట్‌ఫ్లిక్స్ కోసం 'ఖాకి' వెబ్ సిరీస్ సీజన్ 2 చేస్తున్నాను.

## "తల్వార్" పవర్ ఫుల్ ఆడియో గ్లింప్స్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో ఆకాష్ జగన్నాథ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ "తల్వార్". ఈ సినిమాను వార్నిక్ స్టూడియోస్ బ్యానర్ పై భాస్కర్ ఇ.ఎల్.వి నిర్మిస్తున్నారు.యువ దర్శకుడు కాశీ పరశురామ్ రూపొందిస్తున్నారు.ఈయన ఇంతకు ముందు అశ్వత్థామ ,లక్ష్య సినిమాలకి రైటర్ గా పని చేసి "రణస్థలి" అనే సినిమా డైరెక్ట్ చేసారు.ఈ చిత్రంలో పూరి జగన్నాథ్, ప్రకాష్ రాజ్, షిన్ టామ్ చాకో, అనసూయ భరద్వాజ్, అజయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ రోజు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా "తల్వార్" సినిమా నుంచి పవర్ ఫుల్ ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు.

"తల్వార్" ఆడియో గ్లింప్స్ ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. వాయిస్ ఓవర్ లో ఆకాష్ జగన్నాథ్ తరతరాలుగా జరుగుతున్న యుద్ధం, రక్తపాతం గురించి పవర్ ఫుల్ డైలాగ్ చెప్పారు. యుద్ధం జరిగే తీరు మారినా..చివరకు రక్తపాతంతో ముగుస్తోందనే డైలాగ్ ఇంప్రెస్ చేయగా.. అధర్మంతో అయినా ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధమంటూ కథానాయకుడు చెప్పిన డైలాగ్ ఈ ఆడియో గ్లింప్స్ కు హైలైట్ గా నిలుస్తోంది. రీసెంట్ గా షూట్ స్టార్ట్ అయిన "తల్వార్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చేందుకు సిద్ధమవుతోంది.



## మార్చి 7కి వాయిదా పడిన రాక్షస చిత్రం



కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటించిన తాజా చిత్రం రాక్షస. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం టైమ్ లూప్ హారర్ కాన్సెప్ట్ తో రూపొందించారు. మార్చి 7న ఈ చిత్రం విడుదల కానుంది. ఫిబ్రవరి 28న విడుదల విడుదల కావలసిన ఈ చిత్రాన్ని కొన్ని అనివార్య కారణాలతో వారం రోజులపాటు వాయిదా వేశారు. ఫైనల్ గా మార్చి 7న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ వరల్డ్ వైడ్ గా ఈ సినిమా ప్రేక్షకులకు ముందుకు రానుంది.గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస ట్రైలర్ నచ్చి తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పైరెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ.."బెటర్ ఔట్ పుట్ కోసం మా చిత్రాన్ని వారం రోజులు పాటు వాయిదా వేశాం. మార్చి 7న విడుదలకు అన్ని సన్నాహాలు చేస్తున్నాం.ఇప్పటికే విడుదల చేసిన హీరో ఫస్ట్ లుక్ ను పోస్టర్, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచాయి. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకోనున్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది" అని చెప్పారు.

## 'రా రాజా'లాంటి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా తీయడం చాలా గొప్ప విషయం

శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

ఈ క్రమంలో రా రాజా చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి మాట్లాడుతూ.. 'రా రాజా చిత్రానికి సంబంధించిన టైటిల్, పోస్టర్ చూస్తుంటేనే ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మామూలుగా అమ్మాయి హగ్ చేసుకుని, ముద్దు పెడితే హ్యాపీగా ఉంటుంది. కానీ ఈ పోస్టర్‌లో అమ్మాయి అలా హగ్ చేసుకుంటున్నా కూడా భయమేస్తోంది. పోస్టర్‌లో ఉన్న కలరింగ్, ఫాంట్, ట్యాగ్ లైన్ ఇవన్నీ చూస్తుంటే ఇందులో చాలా చాలా ట్విస్టులు ఉన్నాయని అర్థం అవుతోంది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్ అని తెలుస్తోంది. అసలు హీరో హీరోయిన్ల మొహాల్ని కూడా చూపించడం లేదు. ఒక్క మొహాన్ని కూడా చూపించకుండా భయపెట్టడం మామూలు విషయం కాదు. ప్రపంచంలో ఏ హారర్ దర్శకుడు కూడా మొహం చూపించకుండా సినిమా తీయలేదు. ఇలాంటి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా చేయడం గ్రేట్. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. దర్శక, నిర్మాతలకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. 'రా రాజా' సినిమాను మార్చి 7న భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నారు. ఈ చిత్రానికి రాహుల్ శ్రీ వాత్సవ్ కెమెరామెన్‌గా, శేఖర్ చంద్ర సంగీత దర్శకుడిగా పని చేశారు.



## గుణ శేఖర్ 'యుఫోరియా' షూట్ పూర్తి.. మహా శివరాత్రి సందర్భంగా మేకింగ్ వీడియో విడుదల

గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద నీలిమ గుణ నిర్మాణంలో గుణ శేఖర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'యుఫోరియా'. నూతన నటీనటులు, సీనియర్ యాక్టర్స్ కాంబోలో గుణ శేఖర్ ఓ ట్రెండీ టాపిక్ మీద ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నేటి సమాజాన్ని ప్రతిబింబించేలా సాగే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ తాజాగా పూర్తయింది. ఈ మేరకు మేకర్లు అప్డేట్ ఇచ్చారు. యుఫోరియా



షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.యుఫోరియా టైటిల్ గ్లింప్స్, కాన్సెప్ట్ తెలియజేసేలా వదిలిన వీడియో అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో విఘ్నేశ్ గవిరెడ్డి టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండగా సీనియర్ నటి భూమిక ఇందులో ముఖ్య పాత్రలో కనిపించబోతోన్నారు. సారా అర్జున్, నాజర్, రోహిత్, లిఖిత యలమంచలి, పృథ్వీరాజ్ అడ్డాల, కల్పలత, సాయి శ్రీనిక రెడ్డి వంటి వారు ఇతర పాత్రల్లో నటించారు. షూట్ పూర్తి అంటూ మహా శివరాత్రి సందర్భంగా మేకింగ్ వీడియోను విడుదల చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను చిత్రయూనిట్ ప్రారంభించింది. ఇక త్వరలోనే ఈ మూవీని ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు.

## దినేష్ విజన్ నిర్మించిన మాడ్డాక్ ఫిల్మ్ బ్లాక్ బస్టర్ 'ఛావా' గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా మార్చి 7న తెలుగులో గ్రాండ్ రిలీజ్

ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాథని వివరించే చారిత్రక ఇతిహాసం, అపూర్వమైన ప్రశంసలు అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న బ్లాక్ బస్టర్ 'ఛావా' తెలుగు రిలీజ్ కు సిద్ధంగా ఉంది! మొదట హిందీలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా ఇప్పుడు మార్చి 7, 2025న తెలుగులో డబ్ చేయబడి థియేటర్లలో విడుదల కానుంది.

సౌత్ ఇండియన్ సినిమా పవర్‌హౌస్ అయిన ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా ఛావా తెలుగులో రిలీజ్ కానుంది. 300 కంటే ఎక్కువ బ్లాక్ బస్టర్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ వున్న గీతా ఆర్ట్స్ ఛావా సినిమాప్రతి మూలకు చేరేలా చూసుకోవడానికి పర్ఫెక్ట్ పార్ట్నర్. దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించిన ఛావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు, రష్మిక మందన్న యేసుబాయి భోంస్లేగా, అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా, దయానా పెంటీ జినత్-ఉన్-నిస్సా బేగంగా, అశుతోష్ రాణా హంబిర్రావ్ మోహితేగా, దివ్య దత్తా సోయారాబాయిగా నటించారు. ఫిబ్రవరి 14న విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించింది, కేవలం 11 రోజుల్లో భారతదేశంలో ₹417.20 కోట్ల GBOC ని అధిగమించింది. అద్భుతమైన కథనం, పెర్ఫార్మెన్స్, ఛత్రపతి శంభాజీ మహారాజ్ వారసత్వానికి శక్తివంతమైన నివాళితో, ఛావా ప్రేక్షకుల హృదయాల్లో అత్యున్నత స్థానాన్ని సంపాదించుకుంది. తెలుగు వెర్షన్ ఈ సాంస్కృతిక, సినిమా మూమెంట్ ని మరింత విస్తృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, ధర్మయోధుడి కథ మరింత మందికి చేరేలా, స్ఫూర్తినిచ్చేలా చూసుకోవాలి. చావా గర్జన తెలుగులో ప్రతిధ్వనించబోతోంది. గెట్ రెడీ.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756